# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక


ఎడిటర్ : మంజుల దాసు

తెలంగాణ ఆదివారం, 01 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 306 పేజీలు 08 వెల : 6/-


# రెండు దశలుగా కులగణన..

- వచ్చే ఏడాది అక్టోబర్ 1 నుంచి తొలి దశ
- జమ్మూకాశ్మీర్, లడఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్‌లో నిర్వహణ
- ఆ తర్వాత 2027 మార్చి 1 నుంచి రెండో దశ
- కేంద్ర ప్రభుత్వ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ : దేశంలో కులగణనను రెండు దశలుగా నిర్వహించాలని కేంద్రం భావిస్తోంది. దీనితోపాటు జనగణనను సైతం చేపట్టాలని చూస్తోంది. 2026 అక్టోబర్ 1 నుంచి చేపట్టే తొలి దశలో జమ్మూ కాశ్మీర్, లడఖ్, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలో నిర్వహించనున్నారు. మంచు ప్రభావం ఉన్న ఈ ప్రాంతాల్లో తొలుత ఈ సర్వే నిర్వహించాలని నిర్ణయించింది. రెండో దశను 2027 మార్చి 1 నుంచి చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం బుధవారం నిర్ణయించింది. 2027 మార్చి 1 నుంచి రెండో దశలో చేపట్టే కులగణనకు సంబంధించిన అధికారిక గెజిట్‌ను ఈనెల 16న కేంద్రం విడుదల చేసే అవకాశమున్నదని కేంద్రహౌం మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. దేశంలో సామాజిక న్యాయం, సంక్షేమ విధానాలు, రాజకీయ ప్రాతినిధ్యం తదితర అంశాలను పరిగణలోకి తీసుకొనేందుకు ఈ కులగణన చేపట్టాలనే వాదన చాలా కాలంగా దేశంలో బలంగా వినిపిస్తోంది. దేశవ్యాప్తంగా కులగణనను నిర్వహించాలంటూ కాంగ్రెస్, సీపీఐ(ఎం)తో పాటు ఇండియా బ్లాక్ పార్టీలు కేంద్రాన్ని డిమాండ్ చేశాయి. ఈ క్రమంలో కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కర్నాటక, తెలంగాణల్లో సైతం ఈ కులగణన సర్వే జరిగింది. దీంతో కేంద్రంపై ఈ కులగణన సర్వే అంశంలో తీవ్ర ఒత్తిడి వచ్చింది. కులగణనపై మోడీ ప్రభుత్వం తొలుత నిరాకరించింది. కానీ, దీనిని దేశవ్యాప్తంగా నిర్వహించాలంటూ అన్ని రాజకీయ పార్టీలూ కేంద్రంపై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చాయి. ఈ నేపథ్యంలో కులగణన చేపట్టేందుకు కేంద్రం సానుకూలంగా స్పందించింది. దీంతో జనగణనతోనే కులగణన కూడా చేపట్టాలని ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో కేంద్రం నిర్ణయించిన సంగతి తెలిసిందే.వాస్తవానికి షెడ్యూల్ ప్రకారం 2021లో జనగణన నిర్వహించాల్సి ఉంది. కానీ, కరోనా కారణంగా ఆ సమయంలో జనగణన జరగలేదు. అయితే, 2027లో జనగణనతోపాటు కులగణన సైతం నిర్వహించాలని కేంద్రం భావిస్తోంది. షెడ్యూల్ ప్రకారం 2029లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నాటికే ఈ కులగణనతోపాటు జనగణన చేపట్టాలని చూస్తోంది. అలాగే నియోజకవర్గాల పునర్విభజన సైతం జరగనున్నది. దానికి ముందే ఈ గణన చేపట్టేందుకు సన్నాహాలు చేస్తోంది.




## రాజకీయ దురుద్దేశంతోనే

# కేసీఆర్‌కు నోటీసులు

- మెఘా కృష్ణారెడ్డిని కమిషన్ ఎందుకు పిలవడం లేదు?
- బనకచర్లపై కేంద్రానికి రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డి లేఖ రాయాలి
- బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కయ్యాయి ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షులు కవిత
- కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులను నిరసిస్తూ మహాధర్నా

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



రాజకీయ దురుద్దేశంతోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు జారీ చేయించిందని, మెఘా కృష్ణారెడ్డిని కమిషన్ ఎందుకు పిలవడం లేదని ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షులు కవిత ప్రశ్నించారు. కేసీఆర్‌కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు ధర్నాచౌక్ వద్ద ఆమె మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయితే 35 శాతం తెలంగాణ భూభాగానికి నీళ్లు అందిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులకు కలలో కూడా అంతపెద్ద ప్రాజెక్టును కట్టాలన్న ఆలోచన రాదన్నారు. దాదాపు 40 లక్షల ఎకరాలకు నీళ్లు అందించే ఈ ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేసి.. 90 శాతం పనులను మెఘా కృష్ణారెడ్డి కంపెనీకి ఇచ్చారని అన్నారు. అదే మెఘా కృష్ణారెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టులో 15 పంప్‌హౌజ్ పనులు చేశారనీ, ఆయన్ను కమిషన్ ముందుకు

మిగతా 8లో..

# తొక్కిసలాట 11మంది మృతి..

- బెంగళూరులో చిన్నస్వామి స్టేడియం వద్ద 47మందికి గాయాలు
- ఐపీఎల్ విజేత ఆర్‌సీబీ అభినందన సభలో ఘటన
- అభిమాన ఆటగాళ్ళను చూసేందుకు పోటెత్తిన జనాలు
- విషాదాన్ని ఊహించలేదు : కర్నాటక సీఎం సిద్ధరామయ్య
- ప్రధాని మోడీ, ప్రతిపక్ష నేత రాహుల్ సహా పలువురి విచారం
- స్టేడియం కెపాసిటీ 30వేలు, వచ్చింది రెండు లక్షల మందికి పైనే
- ఘటనపై మెజిస్ట్రీరియల్ విచారణకు ఆదేశం
- మృతుల కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా



బెంగళూరు : విజయోత్సవ సభ కాస్తా విషాదంగా మారింది. 18 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ మంగళవారం జరిగిన ఐపీఎల్ ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) విజయం సాధించిన నేపథ్యంలో ఆ బృందాన్ని సన్మానించడానికి కర్నాటకలోని బెంగళూరు చిన్నస్వామి స్టేడియంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆ సన్మాన కార్యక్రమానికి వచ్చే తమ అభిమాన ఆటగాళ్లను చూసేందుకు వేలాదిగా అభిమానులు, ప్రజలు స్టేడియానికి పోటెత్తారు. స్టేడియం గేట్లు తెరవగానే ఒక్కసారిగా లోపలికి వెళ్లడానికి ప్రయత్నించారు. దీంతో తోపులాట మొదలైంది. జనాన్ని అదుపు చేయడానికి పోలీసులు లాఠీచార్జి కూడా చేయాల్సిన పరిస్థితి తలెత్తింది. ఇది తొక్కిసలాటకు దారి తీసింది. ఈ విషాద ఘటనలో ఆరేండ్ల బాలికతో సహా 11మంది మృతి చెందగా, 47మంది గాయపడ్డారని అధికారులు చెప్పారు. కాగా, మృతుల సంఖ్య పెరిగే అవకాశముందని భయపడుతున్నారు.తొక్కిసలాట జరిగిన ప్రాంతం వద్ద హృదయ విదారక దృశ్యాలు కనిపిస్తున్నాయి. చెప్పులు చెల్లాచెదురుగా పడివున్నాయి. తొలుత విధానసౌధలో కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డి.కె.శివకుమార్‌లు క్రీడాకారుల బృందాన్ని సన్మానించారు. అక్కడి నుంచి వారు స్టేడియానికి రావాల్సి ఉంది. ఈలోగానే ఈ విషాదం సంభవించింది. తొక్కిసలాట కారణంగా క్రీడాకారుల సన్మాన కార్యక్రమాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. స్టేడియంవైపు వెళ్ళే మెట్రోలు, ఇతర వాహనాలను కూడా ఆపేశారు.

### ఈ విషాదాన్ని ఊహించలేదు : సీఎం సిద్ధరామయ్య

రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా ఇంతటి విజయోత్సవ సమయంలో ఇలాంటి విషాదాన్ని అస్సలు ఊహించలేదని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. విధానసౌధ వెలుపల ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ అంచనాలకు మించి జనాలు స్టేడియా నికి పోటెత్తారని అన్నారు. విధానసౌధకు వెలుపల దాదాపు లక్ష మంది ఆర్‌సీబీ ఫ్యాన్స్ గుమిగూడారని తెలిపారు. కానీ అక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ జరగలేదన్నారు. "చిన్నస్వామి స్టేడియంలో దాదాపుగా 30వేలమంది పడతారు, కానీ గేట్ల వద్ద దాదాపు రెండు మూడు లక్షలమంది ఉన్నారు. తోపులాట ఉంటుందని ఊహించాం. రాత్రే ఫైనల్ మ్యాచ్ జరిగింది, ఉదయానికి మేం సన్నద్ధం కావాల్సి వచ్చింది. కాకపోతే ఇంత జనాన్ని ఊహించలేదు" అని ముఖ్యమంత్రి చెప్పారు. అయినా చేయగలిగినంతవరకూ ఏర్పాట్లు చేశామన్నారు. మృతి చెందిన వారిలో ఎక్కువమంది యువతేనని ఆయన విచారం వ్యక్తం చేశారు.

### ప్రధాని, రాహుల్, ఖర్గే ప్రభృతుల ఖండన

తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు సానుభూతి తెలియచేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ విషాద సమయంలో తన మనస్సు బెంగళూరులోనే ఉందన్నారు. కేంద్రరక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్రం ఆందోళనను వ్యక్తం చేశారు. మనిషి జీవితం కంటే ఏ వేడుక కూడా ఎక్కువ కాదని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

# అంగన్వాడీలో చిన్నారులకు ఎగ్ బిర్యానీ

### రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అందిస్తున్న ఆహారంలో మరింత పౌష్టిక విలువలు ఉండే విధంగా వారంలో ఒకటి రెండు సార్లు ఎగ్ బిర్యానీ వడ్డించేలా మెనూ మారుస్తామని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. అంగన్వాడి కేంద్రాల రూపురేఖలను సమూలంగా మార్చామన్న సీతక్క అంగన్వాడీల్లో 25 శాతం అడ్మిషన్లు పెరిగేలా సిబ్బంది మొత్తం చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు. ఇందుకు గాను అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించారు. అంగన్వాడి కేంద్రం అంటే చిన్నారుల్లో సృజనాత్మకత సృష్టించే వికాస కేంద్రాలుగా తీర్చి దిద్దాలన్నారు. రాజేంద్రనగర్‌లోని తెలంగాణ గ్రామీణ అభివృద్ధి సంస్థలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మేదో మదన సదస్సు 2025లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో అందుతున్న సేవలు, పూర్వ ప్రాథమిక విద్యను పొందుపరుస్తూ రూపొందించిన ప్రీస్కూల్ వీడియోను మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన మేదోమధన సదస్సులో తమ అనుభవాలను, ఆలోచనలను పలువురు డిడబ్లుఓలు, సీడీపీఓలు, సూపర్వైజర్లు పంచుకున్నారు. వక్తలు తెలిపిన అభిప్రాయాలను తెలుసుకున్న అనంతరం మంత్రి ప్రసంగించారు. బడి



గంట తరహాలో అంగన్వాడి కేంద్రాల్లోనూ గంట కొట్టే పద్ధతి తీసుకురావాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో ఉదయం గంటను మోగించడం ద్వారా చిన్నారుల్లో ఉత్సాహం క్రమశిక్షణ పెరుగుతాయని మంత్రి అభిప్రాయపడ్డారు. అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు సకాలంలో వచ్చేందుకు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. మన పని తీరును మెరుగుపరిచేందుకు, మన బెస్ట్ ప్రాక్టీస్ ను విస్తరింప చేసేందుకు ఈ మేదో మదన సదస్సు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మేదో మదన సదస్సులో మీరు వ్యక్తపరిచిన అభిప్రాయాలను క్రోడీకరించి, నిపుణులు మేధావులతో చర్చించి అంగన్వాడీ ల సేవలను మరింత మెరుగుపరుస్తామని తెలిపారు.

మిగతా 8లో..

# కాంగ్రెస్ ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనం..

### తొక్కిసలాట ఘటనపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన చాలా దురదృష్టకరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈ ఘటనకు పూర్తిగా కర్ణాటక ప్రభుత్వం, పోలీసుల వైఫల్యమే కారణమని మండిపడ్డారు. ఆర్సిబి విక్టరీ పరేడ్ సందర్భంగా బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో 11 మంది అభిమానులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై స్పందించిన కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కర్నాటక కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. స్టేడియం వద్దకు భారీ సంఖ్యలో అభిమానులు వస్తారని తెలిసి కూడా తగిన ఏర్పాట్లు చేయకపోవడం దారుణమన్నారు. అభిమానులను నియంత్రించలేక పోయామని ఆ రాష్ట్ర సిఎం, డిప్యూటీ సిఎం ప్రకటించడం వారి చేతకాని తనానికి నిదర్శనమని ఆయన విమర్శలు చేశారు. తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మ శాంతించాలని కోరుకుంటున్నానని.. ఘటనలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని కిషన్ రెడ్డి అన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
06-05-2025


## భూముల సమస్యలు పరిష్కరించేందుకే రెవిన్యూ సదస్సులు

### తహశీల్దార్ సునీతా, నాయబ్ తహశీల్దార్ లక్ష్మీ



టైమ్స్ ఆఫ్ వార్త - ముదిగొండ

మండల కేంద్రంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న భూమి హక్కుల సమస్యలను పరిష్కరించేందుకే భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సునీతా ఎలిజబెత్,డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ అన్నారు. ముదిగొండ మండల పరిధిలోని గోకినేపల్లి, భాణాపురం గ్రామాలలో రెండవరోజు నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులలో భాగంగా వారు మాట్లాడుతూ ప్రజలు, రైతులు ఎవరైనా సరే భూములకు సంబంధించిన హక్కుల విషయంలో పడుతున్న బాధరపై ఆధారాలతో కూడిన దరఖాస్తులను సమర్పిస్తే అవసరమైన చర్యలు తీసుకుంటూ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు పూర్తి స్థాయి హక్కులు కల్పించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల రైతులు, ప్రజలు వినియోగించుకుని లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్లు వహీదా సుల్తానా,ప్రసన్న కుమార్,జూనియర్ అసిస్టెంట్లు జ్యోతి రవీంద్ర,అబ్బాస్,జాన్ పాషా, రమాదేవి, భూ భారతి ఆపరేటర్ ప్రవీణ్,రైతులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సుంకిని నుంచి ఇసుక భారీగా భారీగా తరలింపు..

- మామూల్ల మత్తులో సంబంధిత శాఖ అధికారులు...!
- సుంకినిలో లోకల్ ఇసుక మాఫియాదారులు
- ట్రాక్టర్ల ద్వారా ఇసుక డంపు చేసి టిప్పర్ల వారికి విక్రయాలు..!
- డంపు చేసిన ఇసుక పేరు మాల్ పాతంగల్..!

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



నిజామాబాద్ జిల్లా పొతంగల్ మండలం సుంకిని గ్రామ మంజీర సరిహద్దు ప్రాంతం నుంచి లోకల్ గా ఉన్న ట్రాక్టర్ ఇసుక మాఫియా దారులు మంజీరా నది నుంచి ఇసుకను గ్రామ సరిహద్దు ప్రాంతంలో డంపు చేసి ఉంటున్నారు డంపు చేసిన ఇసుక పేరు మాల్, ఈ డంపు చేసిన ఇసుకను ఓ పత్రిక విలేఖరి అని చెప్పుకునే ఓ పెద్దమనిషి టిప్పర్ల యజమానులకు సహకారం చేసినందుకు కమిషన్ తీసుకుంటూ సరిహద్దు ప్రాంతం దాటి వేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నట్టు విమర్శలు.! ఆఫీసర్లు ఎవరు వచ్చినా ఇతరులు ఎవరు వచ్చినా వారికి చూసుకోవడానికి ఓ పెద్ద విలేకరి అంటూ చెలమని అవ్వడం కమిషన్ తీసుకోవడం మాటలు తియ్యగా మాట్లాడుతూ చేసేది ఇసుక మాఫియాలో ప్రధానోపాత్రదారుడుగా పేరుగాంచినరు.! గురువారం ప్రతిరోజు ఉదయం సుంకిని నుంచి పొతంగల్ చెక్పోస్ట్ ద్వారా ఉదయం ఇసుక టిప్పర్ల ద్వారా ఇసుకను వర్ని ద్వారా నిజాం బాద్ కు తరలిస్తుంటే కొంతమంది వర్ని పోలీస్ శాఖలో ఉన్న వారికి ఫోన్ చేసినట్టు సమాచారం అయినప్పటికీ పట్టుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటని పలువురు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై వర్ని ఎస్సై కు చేరవని ద్వారా వివరణ కోరగా ఆ విషయం మన దృష్టికి తెలియదని తప్పకుండా ఎంక్వయిరీ చేస్తామని సమాధానం ఇచ్చారు. ,కోటగిరి నుంచి తగిలేపల్లి ,అంబం ద్వారా కోటయ్య క్యాంపు నుంచి నిజాంబాద్ వైపు వెళ్తున్నట్టు ప్రధాన సమాచారం.! టిప్పర్లు ఎవరైతే తరలిస్తున్నారు వారి పేర్లతో సహా వార్త ప్రచురితమ వుతుంది వారికి సపోర్ట్ చేసిన ప్రధాన పాత్రధారుడు విలేకరి ఎవరు అన్నది కూడా పేర్లతో సహా ప్రచురితం అవుతుంది. ఏది ఏమైనా కోటగిరి వర్ని రుద్రూర్ పోలీస్ స్టేషన్లు దాటిపోతుంది. తహసిల్దార్లు అదేవిధంగా ఎస్సైలు దీని మీద స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఖాతాదారులతో కిరికిరి ..

- చినిగిన నోట్లపై బ్యాంకుల మొండి వైఖరి
- నష్టపోతున్న పేద ప్రజలు
- సమస్యను పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి






కామారెడ్డి జిల్లాలోని పలు మండలాల్లోని బ్యాంకులు చినిగిన నోట్లను స్వీకరించడం లేదని ప్రజల నుంచి తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. ఈ పరిస్థితి పేద ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేస్తుంది. దీనిపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చినిగిన నోట్లను బ్యాంకులు నిరాకరించడం వల్ల నిరుపేదలు, రోజువారీ కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్న మొత్తాల లావాదేవీలు, కూలీ డబ్బులు వంటివి చినిగిన నోట్లలో ఉన్నప్పుడు వాటిని మార్చుకోలేక పోవడం వారిని మరింత ఆందోళనకు గురిచేస్తోంది. బ్యాంకులు చినిగిన నోట్లను తీసుకోకపోవడం వల్ల తమ కష్టార్జితం వృథా అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిరిగిన నోట్లకు సంబంధించి బ్యాంకు అధికారుల వైఖరి పై అసహనం వ్యక్తం చేస్తున్న ప్రజలు బ్యాంకర్లు వారి ధోరణి మార్చుకోవాలని చెబుతున్నారు. బ్యాంకుల్లో చిరిగిన నోట్ల కు సంబంధించి ఖాతాదారులతో అధికారులు నిర్లక్ష్యపు సమాధానాలపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని బ్యాంకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరి స్తున్నాయని, చినిగిన నోట్లను తీసుకోవడానికి నిరాకరిస్తున్నాయని ప్రజలు మండిపడుతున్నారు. సాధారణంగా, చినిగిన నోట్లను భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్ .బి.ఐ ) మార్గదర్శకాల ప్రకారం బ్యాంకులు స్వీకరించాలి. అయితే, క్షేత్రస్థాయిలో ఈ నిబంధనలు అమలు కావడం లేదని, బ్యాంక్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారుల జోక్యం కోరుతున్న ప్రజలు ఈ సమస్యపై బ్యాంక్ ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి, చినిగిన నోట్లను స్వీకరించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పేదల కష్టాలను అర్థం చేసుకొని, వారికి తగిన పరిష్కారం చూపాలని కోరుతున్నారు. ఈ విషయంపై రిజర్వ్ బ్యాంక్ కూడా జోక్యం చేసుకుని, అన్ని బ్యాంకులు నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా చూడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారం మా బాధ్యత : ఉప ముఖ్యమంత్రి భట్టి



హైదరాబాద్ : తెలంగాణ ఉద్యోగ జేఏసీ నేతలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు అధికారుల కమిటీ సభ్యులూ పలుమార్లు సమావేశాలను నిర్వహించారు. సమస్యలు వినడమే తప్ప అవి పరిష్కారం కావడం లేదు. తాజాగా బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి, మంత్రివర్గ ఉపసంఘం చైర్మెన్ భట్టి విక్రమార్క నేతృత్వంలో ఉద్యోగ జేఏసీతో సమావేశాన్ని నిర్వహించారు. సుమారు రెండుగంటలపాటు సమస్యలపై మళ్లీ చర్చించారు. ఉద్యోగ జేఏసీ నాయకులు మరోసారి సమస్యల గురించి వివరించారు. కానీ మంత్రివర్గ ఉపసంఘం సమస్యలకు సంబంధించి ఎలాంటి హామీ ఇవ్వకపోవడం గమనార్హం. రాష్ట్రంలో ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిలో ఎన్ని డీఏలను ప్రభుత్వం ప్రకటిస్తుందో స్పష్టమైన హామీ ఇవ్వలేదు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సుమారు రూ.11 వేల కోట్లు వివిధ రకాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వాటిని ఎలా విడుదల చేస్తారో, ఎప్పటిలోగా చెల్లిస్తారో ప్రకటించలేదు. 2023, జులై ఒకటి నుంచి పీఆర్సీ అమలు కావాలి. ఆ నివేదిక ఎప్పుడు వస్తుందో, ఎప్పటి నుంచి అమలు చేస్తారో స్పష్టంగా ప్రకటించలేదు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్)ను అమలు చేస్తామంటూ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. దానిపైనా ఎలాంటి హామీ ఇవ్వలేదు. ఆర్థిక సమస్యలతోపాటు ఆర్థికేతర సమస్యల పరిష్కారంపైనా ప్రభుత్వం నుంచి హామీ రాలేదు. ఉద్యోగుల సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉందనీ, వాటిని గురువారం జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్న హామీని మాత్రమే భట్టి విక్రమార్క ఇవ్వడం గమనార్హం. దీంతో ఉద్యోగ సంఘాల నాయకులు కొంత అసంతృప్తికి గురయ్యారు. కనీసం డీఏల గురించైనా స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో ఈ సమావేశాన్ని నిర్వహించడంలో ఆంతర్యమేంటో అర్థం కాలేదంటూ వారు అసహనం వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రివర్గ ఉపసంఘం, అధికారుల కమిటీ, ఉద్యోగ జేఏసీ సమావేశాన్ని నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు, అధికారుల కమిటీ చైర్మెన్, రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి, సీసీఎల్ఏ నవీన్ మిట్టల్, సభ్యులు లోకేష్‌కుమార్, కృష్ణభాస్కర్, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, జీఏడీ ముఖ్యకార్యదర్శి మహేష్ దత్ ఎక్కా, ఉద్యోగ జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, కోచైర్మెన్లు చావ రవి, జి సదానందంగౌడ్, వంగ రవీందర్‌రెడ్డి, పి మధుసూదన్‌రెడ్డి, డిప్యూటీ సెక్రెటరీ జనరల్స్ పుల్గం దామోదర్‌రెడ్డి, ముజీబ్ హుస్సేనీ, ఎ సత్యనారాయణ, నాయకులు ఎ వెంకట్, కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణగౌడ్, బి శ్యామ్, కటకం రమేశ్, సిహెచ్ అనిల్‌కుమార్, తరాల జగదీశ్, కృష్ణయాదవ్, సి జగదీశ్, ఎండీ అబ్దుల్లా, మణిపాల్‌రెడ్డి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

**క్యాబినెట్‌లో నివేదిక సమర్పిస్తాం పరిష్కారం కనుగొంటాం : భట్టి**

ఉద్యోగుల సమస్యల పరిష్కారం తమ బాధ్యత అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఉద్యోగుల సమస్యలపై గురువారం జరిగే మంత్రివర్గ సమావేశంలో నివేదికను సమర్పిస్తామనీ, పరిష్కారం కనుగొంటామని చెప్పారు. సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలనే మంత్రివర్గ ఉపసంఘం, అధికారుల కమిటీని సీఎం రేవంత్‌రెడ్డి నియమించారని గుర్తు చేశారు. సమస్యలపై అందరితో చర్చించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కొన్నేండ్లుగా బకాయిలు పేరుకుపోవడంతో అన్ని ఒకేసారి చేయలేకపోయామని అన్నారు. ఎక్కువ కాలం వాటిని పెండింగ్‌లో ఉంచకుండా, పరిష్కారం చూపాలన్నదే ప్రభుత్వ ఆలోచన అని వివరించారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగస్వాములని చెప్పారు. ప్రజలకు చేయాల్సిన పనులు, అందించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ఆదాయం, వ్యయం వీటన్నింటితోపాటు ఉద్యోగ వ్యవస్థకు ఇవ్వాల్సినవి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తుందని వివరించారు. ఒకవైపు ప్రజలకు మరోవైపు ఉద్యోగులకు ఇబ్బందులు కలగకుండా కలిసి కూర్చుని చర్చించుకుని ముందుకు పోవాలన్న ఆలోచనతోనే ఈ సమావేశాన్ని నిర్వహించామని అన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిది చెక్కును బస్వాపురం గ్రామానికి చెందిన సోమ మణెమ్మ కు 60 వేల రూపాయల విలువ కలిగిన చెక్కును జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన గోపి బాధిత కుటుంబానికి అందించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీనవర్గాల కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని, అందులో భాగంగానే ముఖ్యమంత్రి సహానిది చెక్కులను విరివిగా బాధ్యతలకు అందిస్తుందని ఆయన తెలియజేశారు . ఈ సహాయ కార్యక్రమాలు అందిస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ షాజహాన్, కుక్కల గోపి, కన్నెబోయిన పాండురంగారావు, దొంతగాని రాంబాబు ,నాగేశ్వరావు, రాము, రాజు, కోటేశ్వరరావు, వంగూరి నాగేష్, పోల్నీడి శ్రీకాంత్ ,గోకర ఎంకన్న, శీను ,దొడ్డ రవి, కుక్కల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాగిలిగొండలో చెక్కులు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మండలంలోని నాగిలిగొండ గ్రామానికి చెందినషేక్ గన్ సాహెబ్ 24,000,కొచ్చర్ల సుమలత 60,000,వేపూరి జయమ్మ 60,000, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చాట్ల రాజశేఖర్ మరియు మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ అధ్యక్షులు మద్దిని లక్ష్మయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు అరికోట్ల బాలశౌరి, మరియు సీనియర్ నాయకులు ఏపూరి.సత్యం, పంది మురళీకృష్ణ, మార్కపుడి. వెంకటి, పంది వీరభద్రం మొదలైన వారు పాల్గొని చెక్కులను పంపిణీ చేశారు.. ఈ చెక్కులను తీసుకున్న లబ్ధిదారులు ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క కి వారు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసినారు.

## భిక్షం పార్థివదేవంపై భారత కమ్యూనిస్టు పార్టీ జెండా

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ కార్యకర్త ఉప్పల భిక్షం స్వర్గస్తులైనారు. వారి పార్థివదేవం పై భారత కమ్యూనిస్టు పార్టీ జెండాను భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి ఉంచి నివాళులర్పించారు .వారు మాట్లాడుతూ నిబద్ధతగల కార్యకర్తను కోల్పోవడం చాలా బాధాకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు వారికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బికేఎంయు జిల్లా అధ్యక్షులు తాటి వెంకటేశ్వర్ రావు , తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూచిపూడి రవి ,మాజీ సర్పంచ్ నక్కన బోయిన కృష్ణ సుజాత ,మాజీ ఎంపీటీసీ నారపోగు హేమ నాగార్జున ,శాఖ కార్యదర్శ చల్లగుండ్ల వెంకటేశ్వర్లు, నారపోగు శ్రీను, నీరుడు గోవింద రావు, నారపోగు కొండలు ,నారపోగు బాబు, నారపోగు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## జీవితభీమా చెక్ అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం లో జరిగిన కార్యక్రమంలో సొసైటీలో సభ్యత్వం కలిగిన కోమట్లగూడెం గ్రామానికి చెందిన రైతు పల్లపు వెంకయ్య గతంలో అనారోగ్యం కారణంగా మరణించారు. అట్టి రైతుకు సంబంధించి వచ్చిన రూ.50000:00 (యాభై వేలు) ల జీవితభీమా చెక్ సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి ద్వారా రైతు కి చెందిన కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ కారకార్యదర్శిమార్గాని శ్రీనివాసరావు,కోమట్లగూడెం మాజీ సర్పంచ్ లక్కిరెడ్డి బాబుల్ రెడ్డి, రైతులు మరియు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఎంపి పి.ఎం.పి డాక్టర్లపై కేసులు నమోదు

### ఎస్ఐ ఆంజనేయులు

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండల కేంద్రంలో గల వివిధ ఆసుపత్రులలో కొంతమంది ఆర్ఎంపి/ పి.ఎం.పి డాక్టర్లు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయకుండా అర్హతకు మించి ఇంజక్షన్లు, టాబ్లెట్స్ ఇస్తున్నారని అంతే కాకుండా వారి ఆసుపత్రులలో సెలైన్ పెట్టడం మరియు పడకల ను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్. ఐ ఆంజనేయులు తెలిపారు. ఈ విషయం తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తనిఖీ చేసి వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గాంధారి మండల కేంద్రంలో గల నరేందర్, హేంసింగ్, అంజయ్య, ఆంజనేయులు ఆర్ఎంపీ డాక్టర్ల పైన కేసులు నమోదు చేయడం జరిగిందని ఎస్సై ఆంజనేయులు పేర్కొన్నారు. మెడికల్ కౌన్సిల్, విజిలెన్స్ అధికారి రాకేష్ వారితో పాటు అట్టి ఆసుపత్రుని పరిశీలించటం జరిగిందని ఆయన తెలిపారు.

## నేడు గుర్జల్, వండ్రికల్ రెవెన్యూ సదస్సు

### ఎమ్మార్వో రేణుక చౌహన్

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

భూ సమస్యల పరిష్కారం కొరకు గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్, పోతంగల్ కుర్దు, కాటేవాడి గ్రామాలలో గురువారంరోజు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రేణుక చౌహన్ తెలిపారు.ఈ మూడు గ్రామాల సంబందించిన ప్రజలు గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. భూ సమస్యలున్న రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు. ప్రజలందరూ మీకు ఏమైనా భూ సమస్యలున్న రైతులు,రెవెన్యూ సదస్సు అప్లికేషన్ ఫారంలో, భూ సమస్యల వివరాలను పొందుపరిచి వాటికి సంబంధించిన ఆధారాలు జిరాక్స్ పత్రాలను జత చేసి రెవెన్యూ అధికారులకు అందజేయాలని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.



TIMES OF VARTHA (05-06-2025)MA_nelgiri main pages (13-02).qxd 6/5/2025 5:40 AM Page 3



## కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ మొదటి వార్షికోత్సవ పాలన విజయోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం బి 1 క్వార్టర్ నందు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ, యువజన, సేవాదళ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, వేడుకలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, పైడిమల్ల నర్సింగ్ లు మాట్లాడుతూ, దివంగత మహానేత కాకా వెంకటస్వామి మనవడు, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఎంపీ గా సంవత్సర కాలం పాలన గడిచిన సందర్భంగా సంబరాలు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఎంపీగా గెలిచిన అనంతరం పార్లమెంట్ నియోజకవర్గానికి పెద్దకొడుకు లాగా ఉంటానని ఇచ్చిన హామీ మేరకు హామీని నిలబెట్టుకున్నాడని తెలిపారు. ఎన్నికల్లో ఒక లక్ష 35 వేల భారీ మెజార్టీతో అతి చిన్న వయస్సులోనే వంశీకృష్ణ విజయం సాధించారన్నారు. వంశీకృష్ణ ఎంపీగా విజయం సాధించిన అనంతరం సింగరేణి రిటైర్డ్ కార్మికులకు పదివేల పెన్షన్ ఇవ్వాలని పోరాడి, పెన్షన్ ఫండ్ కు 144 కోట్లు అందేలా కృషి చేశారని తెలిపారు. అదేవిధంగా సింగరేణిలో స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని, ఎల్లంపల్లి ముంపు గ్రామాల బాధితులకు పరిహారం, కోల్ బెల్ట్ ఏరియాలో కరోనా కాలంలో నిలిపివేసిన అజ్నీ ఎక్స్ ప్రెస్ రైల్ పునః ప్రారంభం, పెద్దపల్లి రైల్వే స్టేషన్లో తిరుపతి ఎక్స్ ప్రెస్ రైల్ హాల్టింగ్, రామగుండంలో ఏర్ పోర్ట్ ఏర్పాటుకు కృషి, పెద్దపల్లి నియోజకవర్గంలో నవోదయ విద్యాలయం ఏర్పాటు, ఎన్టిపిసి పవర్ ప్లాంట్ విస్తరణకు కృషి, బడుగు బలహీన వర్గాలకు త్రాగునీరు అందించేలా బోర్వెల్ లాంటి అనేక అభివృద్ధి పనులు విజయవంతంగా చేపట్టి, పూర్తి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నామని ముత్తయ్య, వనం నర్సన్న, ఎర్ర రాజు, ఇషాక్, బండి శంకర్, లక్ష్మణ్, వెంకన్న, రాచర్ల గణేష్, సట్ల సంతోష్, విజయ్, సతీష్, వేణు, శ్రీనివాస్, అంజయ్య, రామకృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు రాయబారపు కిరణ్, ఎండి జావిద్ ఖాన్, మూడారపు శేఖర్, సేవాదళ్ నాయకుడు సురేందర్, యువజన నాయకులు చోటు, మహేష్, సూరజ్, రాజు అజయ్, బాచి లు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు

### తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి

### తాండూర్ పోలీస్ ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ దుకాణాల తనిఖీ

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలోని తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రేచిని గ్రామంలో బుధవారం రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ల ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్ ఆదేశాలతో ఫెర్టిలైజర్ దుకాణాల ను పోలీసు, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాండూర్ సిఐ కుమారస్వామి మాట్లాడుతూ, ఫెర్టిలైజర్ దుకాణ యజమానులు కొనుగోలు చేసేందుకు వస్తున్న రైతులకు మీ దుకాణాల్లో నకిలీ విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో విక్రయించరాదన్నారు. నకిలీ విత్తనాలు వాడడం వల్ల భూమి సారవంతం కోల్పోయి, రానున్న రోజుల్లో పంట దిగుబడి తగ్గుతుందని తెలిపారు. అదేవిధంగా పర్యావరణం పై సైతం ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. కౌలు రైతులు సైతం ఈ నకిలీ విత్తనాలను వాడడం వల్ల భూసారం దెబ్బతింటుందన్నారు.

ఈ నకిలీ విత్తనాలు వాడటం వల్ల రెండు, మూడు క్వింటాళ్లు అధిక లాభం వస్తుందని ఆశపడితే పంట నష్టపోయిన తర్వాత ప్రభుత్వం నుండి ఎలాంటి నష్టపరిహారం వర్తించదని తెలిపారు. నకిలీ పత్తి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని, ఒకవేళ గుట్టుచప్పుడు కాకుండా దొంగ చాటున వీటిని పంట పొలాల్లో విత్తనాలు నాటుతున్నారని సమాచారం అందిన వెంటనే అక్కడికి వచ్చి, పట్టుకొని, చట్టరీ త్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క రైతు ఫెర్టిలైజర్ దుకాణాల్లో వ్యవసాయానికి సంబంధించిన ఏ విత్తనాలు తీసుకున్న తప్పనిసరిగా రసీదును తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సూచించే సూచనలు పాటిస్తే, అధిక దిగుబడి రావడంతో పాటు లాభాలు సైతం రావడం జరుగుతుందని తెలిపారు. గ్లైపోసిట్ నకిలీ విత్తనాలు వాడడం వల్ల రైతులకు చర్మ సంబంధిత వ్యాధు లు సైతం వచ్చే అవకాశం ఉందన్నారు. ఎవరు నకిలీ విత్తనాల లు అమ్మడం, కొనడం కానీ చేయకూడదని, అదే విధంగా ఏ గ్రామంలోనైనా ఈ నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్, శిక్షణ ఎస్ఐ అనూష,ఏడిఏ రాజ నరేందర్, వ్యవసాయ అధికారిని సుష్మాలు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగను సింగరేణి ఎస్సీ, ఎస్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. బుధవారం హైదరాబాద్ లోని ఆయన నివాసంలో అసోసియేషన్ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డును ఇటీవల రాష్ట్రపతి చేతుల మీదుగా మందకృష్ణ మాదిగ అందుకోవడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కేంద్ర ప్రచార కార్యదర్శి వాసాల శంకర్, ఉపాధ్యక్షులు ఆసం శంకర్, మందమర్రి ఏరియా కార్యదర్శి నాయిని శంకర్, నాయకులు శనిగారపు రాజేష్, పాత్రికేయులు పల్లె సమ్మయ్య, అసోసియేషన్ నాయకులు నర్సింగ్ రావు లు పాల్గొన్నారు.



## కార్మికుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించడం బాధాకరం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని చెబుతున్న యాజమాన్యం కార్మికులు, కార్మిక కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం బాధాకరమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ తెలిపారు. బుధవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏరియా పరిధిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రి, కేకే 1 డిస్పెన్సరి లలో అనారోగ్యానికి గురైన కార్మికులకు సరైన మందులు లేక నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీర్ఘకాలిక వ్యాధులైన గుండె, కిడ్నీ, బీపీ, షుగర్, విటమిన్ డి, కాల్షియం మందులు లేక కార్మికులు, కార్మిక కుటుంబాలు బయట కొనుగోలు చేసే పరిస్థితి ఏర్పడుతున్నాయని తెలిపారు. తక్షణమే యాజమాన్య స్పందించి, అన్ని రకాల జబ్బులకు సంబంధించిన మందులను కొనుగోలు చేసి, కార్మికులకు అందించి, వారిని అనారోగ్యం నుండి కాపాడాలని కోరారు. ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయలు దారాదత్తం చేస్తున్న సింగరేణి యాజమాన్యం, కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. కొన్ని జబ్బులకు కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫరల్ చేయించుకొని, అక్కడ చికిత్స జరిగిన తర్వాత అక్కడ రాసిన మందులను మన ప్రాంత ఆసుపత్రులలో తెప్పించుకోకపోవడం వలన బయట కొనుగోలు చేసుకోవాల్సివస్తుందని, అత్యంత బాధాకరమని తెలిపారు. ఆ మందులను సైతం యాజమాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సరైన మందులు లేక డాక్టర్లు సైతం ఇబ్బంది పెడితే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. తక్షణమే సింగరేణి సిఎండి, సీఎంఓ, జిఎం లు స్పందించి, న్యాయం చేయాలని కోరారు. లేని పక్షంలో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, నాయకులు పెద్దపల్లి బానయ్య, ఆంటోని దినేష్, జి సుదర్శన్ రెడ్డి, మర్రి కుమారస్వామి, సిహెచ్పి శర్మ, కలువల శ్రీనివాస్, గుమాస తిరుపతి, సదాశివరెడ్డి లు పాల్గొన్నారు.



## పుట్టు పంచల ఫంక్షన్‌కి హాజరైన తాజా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి



గాంధారి మండల కేంద్రంలో బుధవారం హరాలే గార్డెన్స్‌లో బొప్పజివాడి బీఆర్ఎస్ కి చెందిన కృష్ణమూర్తి గారి పిల్లల పుట్టుపంచల ఫంక్షన్‌లో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ తూర్పు సంతోష్ కుమార్,మండల యూత్ అధ్యక్షుడు సురేష్,మాజీ మండల ఆఫ్జన్ ముస్తఫా,మాజీ మార్కెట్ డైరెక్టర్ సాయిలు, వి.డి.సి. నాగులూరు మల్లేష్, ఎర్రపహాడ్ సొసైటి ఛైర్మెన్ కపిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు..

### వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో

## ఉచితంగా రాయితీ విత్తనాల సరఫరా



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో ఉచితంగా రాయితీ విత్తనాలను సరఫరా చేస్తున్నమని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం రైతులకు ఉచితంగా రాయితీ విత్తనాలను సరఫరా చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు కామెల్లి బాలరాజ్, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి లైని రమేష్, మాజీ గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగని బాలయ్య, వ్యవసాయ శాఖ అధికారులు రైతులు దితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం తరపున పెద్దమ్మ ఆలయానికి విరాళం..



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలో పెద్దమ్మ ఆలయ ప్రాంగణంలో గాంధారి ముదిరాజ్ సంఘం తరపున గుర్జాల్ ముదిరాజ్ సంఘం, పెద్దమ్మ ఆలయ నిర్మాణం కొరకు వారికి 15000 విరాళం గా అందించడం జరిగిందని గాంధారి ముదిరాజ్ సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సంఘం -1, ముదిరాజ్ సంఘం -2 ఇద్దరి సమక్షంలో అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంగని ప్రవీణ్ కుమార్, కామెల్లి కృష్ణ, మరియు కుల పెద్దలు లైని రమేష్, సంగని బాలయ్య, కట్ట మీది బాలయ్య, రెడ్డి బాలయ్య, రెడ్డి రాజులు, కాబట్టి బాలయ్య, తూర్పు రమేష్, తూర్పు సంతోష్, తూర్పు రవి, అరిగే అంజయ్య,ముదిరాజ్ సంఘం పెద్దలు, గుర్జల్ ముదిరాజ్ సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి



### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా పైలెట్ మండలంగా ఎంపికైన భీమారం మండలంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల తహశిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ప్రత్యేక తహశిల్దార్ జ్యోతి, రాంచందర్ లతో కలిసి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం తొలుతగా రాష్ట్రంలోని 4 జిల్లాలో 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక చేయడంలో భాగంగా జిల్లాలోని భీమారం మండలాన్ని ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యల సంబంధిత దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో స్వీకరించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, తిరస్కరించబడిన దరఖాస్తులకు సంబంధించి వివరాలు పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం ఉందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో జరుగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానిక ప్రజలకు అందుబాటులో వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని, పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులతో భూసమస్యల పరిష్కారం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులతో భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం మిట్టపల్లి, నర్సింగాపూర్ గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులను మండల తహశిల్దార్ వనజారెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ లతో కలిసి సందర్శించి, దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తొలుతగా రాష్ట్రంలోని 4 జిల్లాలో 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక చేయడంలో భాగంగా జిల్లాలోని భీమారం మండలాన్ని ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యల సంబంధిత దరఖాస్తులు స్వీకరించి దాదాపు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని భీమారం మినహా అన్ని మండలాలలో కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# కోర్టు తీర్పు తోనైనా గ్రామ అభివృద్ధి కమిటీల తీరు మార్చుకోవాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.రమేష్ బాబు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




జిల్లా ఎస్సీ, ఎస్టీ కోర్టు జడ్జి నిన్న జక్రాన్ పల్లి మండలం కొలిప్యాక గ్రామంలో ఎస్సీ కులానికి చెందిన రుక్మాబాయి కుటుంబ సభ్యులను గ్రామాభివృద్ధి కమిటీ 2020లో సాంఘిక బహిష్కరణ చేయటాన్ని ఖండిస్తూ జడ్జి గ్రామ అభివృద్ధి కమిటీకి చెందిన 15 మందికి జైలు శిక్ష విధిస్తూ ఇచ్చిన తీర్పును చూసైనా రాజ్యాంగ విరుద్ధంగా జిల్లాలో కొనసాగుతున్న గ్రామ అభివృద్ధి కమిటీలు ఇప్పటికైనా గ్రామ అభివృద్ధి కమిటీల ఆగడాలను ఆపి వాటిని పూర్తిగా నిషేధించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత కొంతకాలంగా జిల్లాలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన పాలకులను కాదని సమాంతర పాలనను కొనసాగిస్తూ అట్టడుగు వర్గాల ప్రజలను తమ చెప్పు చేతుల్లో ఉంచుకోవటానికి ప్రయత్నించటం సరైనది కాదన్నారు. జిల్లాలో అనేక గ్రామాల్లో తమ మాట వినని వారి పట్ల గ్రామ బహిష్కరణలు, జరిమానాలు వేస్తూ గ్రామాల్లో భూస్వామ్య విధానాలను అణుసరిస్తున్నారని, వీటి మూలంగా బడుగు బలహీన వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. బలహీన వర్గాల ప్రజల పట్ల గ్రామాభివృద్ధి కమిటీలు జిల్లాలో ఎన్నో అరాచకాలు చేస్తున్నాయని, పాలకులు, అధికారులు వారికి వత్తాసు పలకటం మూలంగా వారి ఆటలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా గ్రామాభివృద్ధి కమిటీలను నిషేధిస్తూ ఆదేశాలను జారీ చేయాలని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో గెలిచిన వారిని సజావుగా పాలనను కొనసాగించేటట్టుగా చూడాలని, ఎవరిపైన అయినా ఇదే విధంగా శిక్షలు ఉంటాయని గ్రామ అభివృద్ధి కమిటీలను అదుపు చేసినప్పుడే ప్రజలు స్వేచ్ఛగా బతకగలుగుతారని అన్నారు. జక్రాన్ పల్లి మండలం కొలిప్యాక గ్రామంలో జైలు శిక్ష పడిన వారిలో బలహీన వర్గాల వారే ఉన్నారని వీటిలో అగ్రవర్ణాల వారు తప్పించుకోవటం జరిగిందని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పెద్ది వెంకట రాములు, నూర్జహాన్ పాల్గొన్నారు.

# అక్రమ గోవుల రవాణా నిరోధానికి చెక్‌పోస్టుల ఏర్పాటుకు వినతి...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి / రెంజల్



అక్రమగోవుల రవాణాను అరి కట్టేందుకు సరిహద్దుల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు రెంజల్ ఎస్సైకి వినతిపత్రం సమర్పించారు. బుధవారం మాజీ వైస్ ఎంపీపీ, బీజేపీ మండల అధ్యక్షుడు క్యాతం యోగేష్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,బిజెపి శ్రేణులతో ఎస్సైని కలిసి తమ వినతిపత్రాన్ని అందజేశారు. ముఖ్యంగా మహారాష్ట్ర సరిహద్దులకు ఆనుకుని ఉన్న రెంజల్ మండలంలో అక్రమ గోవుల రవాణా విచ్చలవిడిగా జరుగుతోందని,దీనివల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని వారు ఎస్సై దృష్టికి తీసుకెళ్లారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని,దీనిని సమర్థవంతంగా అడ్డుకోవడానికి సరిహద్దు ప్రాంతాల్లో రెండు పటిష్టమైన తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. అక్రమంగా తరలిస్తున్న గోవులను రక్షించి,వాటికి తగిన ఆశ్రయం కల్పించాలని కూడా వారు కోరారు. అక్రమ గోవుల రవాణాపై పోలీసులు తక్షణమే దృష్టి సారించి,తగినచర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్,మాజీ మండల అధ్యక్షుడు గోపి, ప్రసాద్, యోగేష్, అజయ్,రెంజల్ మండల బీజేపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయంలో వేసవి ప్రత్యేక తరగతులు ప్రారంభం

**ప్రారంభించిన కేంద్రీయ విద్యాలయ ఇంఛార్జి ప్రిన్సిపాల్ ముఖేష్ కుమార్**

**జూన్ రెండు నుంచి పది వరకు కొనసాగనున్న పాఠాలు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో భారతీయ భాష గ్రీష్మ కాలిన్ శిబిర్ 2025 ను విద్యాలయ ఇంచార్జ్ ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్ ప్రారంభించారు. జూన్ రెండు నుండి పది వరకు విద్యార్థులకు ప్రత్యేక వేసవి తరగతులు ఉంటాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లోని సృజనాత్మకత వెలికితీయడానికి ప్రత్యేక సమ్మర్ క్లాసులు ఉపయోగపడతాయని తెలిపారు. నదులు సముద్రాలు, మహా సముద్రాలు, పర్వతాలు, నగరాలు మొదలైన వాటిని ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులకు మాధ్యమాల ద్వారా చూపించడం జరుగుతుందని తెలిపారు. అలాగే కళలు, సంగీతం నృత్యం, భారతీయ కళా సంపదను విద్యార్థులకు వివరించడం, డిజైనింగ్, డ్రాయింగ్స్, నేర్పించడం, వివిధ ప్రాంతాల్లో వేశ ,భాషలు ఆహారం అలవాట్లు స్థానికంగా పండించే పంటలను విద్యార్థులకు వివరించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల కు తదితర సబ్జెక్టుల ఉపాధ్యాయులు విషయ పరిజ్ఞానం కోసం ప్రత్యేక తరగతుల ద్వారా వివరిస్తున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మోదీ నాయకత్వంలో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోంది

- **నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**
- **కార్యకర్తలంతా ఈ కుయుక్తులపై ప్రజల్లో నిజాన్ని చెప్పి అవగాహన కల్పించాలి**
- **పార్టీ కోసం కష్టపడితే సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీగా గెలిచే అవకాశం**
- **బిజెపి కార్యశాలలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




గత 11 సంవత్సరాలుగా భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో "వికసిత్ భారత్ - అమృత కాలం" పేరుతో కేంద్ర బీజేపీ ప్రభుత్వ 11 సంవత్సరాల సేవా సూపరిపాలన, పేదల సంక్షేమం అంశాలపై బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి అద్యక్షతన కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు. పేదల సంక్షేమం, పారదర్శక పాలన, సమగ్ర అభివృద్ధి %-% ఇవే మా లక్ష్యాలు అన్నారు. అదేవిధంగా ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, హర ఘర్ జల్, స్వచ్ఛ భారత్, జనధన్ యోజన వంటి పథకాలు కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయన్నారు. ప్రతిపక్షాలు ప్రస్తుతం ఆపరేషన్ సిందూర్ వంటి అంశాల ద్వారా ప్రధాని మోదీ పై అభాసుపాల చేయాలనే కుట్రలు చేస్తున్నాయన్నారు. ప్రజలు మోదీని విశ్వసిస్తున్నారన్నారు. దేశ భద్రత విషయంలో బీజేపీ ప్రభుత్వ పట్టుదలను తప్పుబట్టే ప్రయత్నం విఫలమవుతుందన్నారు. కార్యకర్తలంతా ఈ కుయుక్తులపై ప్రజల్లో నిజాన్ని చెప్పి అవగాహన కల్పించాలని సూచించారు. ఇది ప్రతి కార్యకర్త బాధ్యత అని ఆయన గుర్తు చేశారు. మీరు పార్టీ కోసం కష్టపడితే రేపు మీరు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీగా గెలిచే అవకాశముంటుందన్నారు. గెలుపు మనదే కావాలంటే ప్రతి బూత్ స్థాయిలో కష్టపడాలని, ప్రతి ఓటును బీజేపీకి రప్పించాలని, ఇది పార్టీని బలోపేతం చేయడమే కాకుండా దేశాన్ని బలోపేతం చేయడమే అన్నారు. ఈ కార్యశాలలో కార్యక్రమా కన్వీనర్ పోతనకర్ లక్ష్మి నారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, కో కన్వీనర్ రామచందర్, కలిగొట గంగాధర్, రూరల్ కన్వీనర్ పద్మ రెడ్డి, జిల్లా కార్యదర్శి గంగోనె సంతోష్, సుధాకర్ చారి, కార్పొరేటర్ మాస్టర్ శంకర్, మండల అధ్యక్షులు ఇప్పకాయల కిషోర్, ఆనంద్ రావు, జిల్లా, మండల, కోడూరు నాగరాజ్, బూత్ స్థాయి నాయకులు, యువ మోర్చా, మహిళా మోర్చా కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పలు వివాహాది శుభకార్యాలలో పాల్గొన్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి - పుష్పా , పోచారం శంభు రెడ్డి - ప్రేమల , మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి - సోని రెడ్డి ,రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు , జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంతు నారాయణ్ కేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి . ఎస్ ఎం బి ఫంక్షన్ హాల్ లో జరిగిన పాతబాన్సువాడ వాస్తవ్యులు సమీప బంధువు నరసింహ రెడ్డి లక్ష్మి కూతురు శృతి రెడ్డి - భారత్ సింహారెడ్డి ల వివాహానికి హాజరై నూతన వధూవరులనుఆశీర్వదించారు. బాన్సువాడ పట్టణం భారత్ గార్డెన్ లో బాన్సువాడ పట్టణ వాస్తవ్యులు పిరయ్య - అనురాధ కూతురునందినికృష్ణలవివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మీనాగార్డెన్ లో దేశాయిపేట్ వాస్తవ్యులు భూషణ్ గౌడ్ - చంద్రకళ కుమారుడు సోమేష్ గౌడ్ వర్షిణి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నిజాంపేట్ లో గల ఎన్ కన్వెన్షన్ లో సమీప బంధువు ర్యాలమడుగు వాస్తవ్యులు పాశం గంగారెడ్డిరెడ్డి - విజయ కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి - హారిక ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కొయ్యగుట్ట పి ఆర్ లో సోమేశ్వర వాస్తవ్యులు ఒళ్లేపు బాలయ్య - లక్ష్మి కూతురు అరుణ - సాయి కిరణ్లవివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. చందూర్ మండల కేంద్రం రెడ్డి సంఘం ఫంక్షన్ హాల్ లో చందూర్ పిఏసిఎస్ ఛైర్మన్ ప్యారం అశోక్ సోదరుడు రమేష్ - రూపా ల కుమార్తె,కుమారుడు రిషిత - రిషిత్యాదవ్లనూతనవస్త్రధారణ కార్యక్రమానికిహాజరైచిన్నారులను ఆశీర్వదించారు .పోచారం మాజీ ఎంపీటీసీ విజయ్ గౌడ్ సోదరుడు వినయ్ గౌడ్ కొడుకు నామకరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని సరఫరా చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని బెల్లంపల్లి పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఠాగూర్ మణి రామ్ సింగ్ డిమాండ్ చేశారు. పట్టణ ప్రజలకు పారిశుద్ధ్య నీటిని సరఫరా చేస్తూ, ప్రజలను అనారోగ్యానికి గురిచేస్తున్న మున్సిపల్, సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. బెల్లంపల్లి పట్టణానికి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఉన్న వడ ప్రాజెక్టు నుండి నిత్యం తాగునీరు సరఫరా చేస్తున్నారని, ఈ నీటి వలన ప్రజలు అనారోగ్యానికి గురై, ఆసుపత్రిల చుట్టూ తిరుగుతున్నారన్నారు. వడ ప్రాజెక్టు నీటిని నిలిపివేసి, గతంలో మాదిరి మంచిర్యాల నుండి గోదావరి నది నీటిని పట్టణ ప్రజలకు అందిం చాలని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని గుర్తు చేశారు. వడ ప్రాజెక్ట్ నుండి స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయడం పక్కనపెట్టి, అపరిశుభ్రమైన, ఫిల్టర్ చేయని నీటిని పట్టణ ప్రజలకు సరఫరా చేసి, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. పట్టణంలో పారిశుద్ధ్య పనులను నిర్వహించాలన్నారు. లేని పక్షంలో తెలుగుదేశం ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు బుల్లు మల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఓ జీవరత్నం, నాయకులు సిహెచ్ రమేష్, ఎస్కే అస్గర్ బాషా, ఎండి హసన్, బి సత్యనారాయణ, ఎం గోపాల్, ఏ కుమార్, బి కొమురయ్య, పుల్లూరి పోషం, బి శంకర్, ఓ లచ్చయ్య, ఆర్ గంగాధర్ గౌడ్ లు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళా

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని శ్రీహర్ష డిగ్రీ కళాశాల చైర్మన్ పల్లె భూమేష్ తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని శ్రీహర్ష డిగ్రీ కళాశాలలో బుధవారం తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ డెవలప్మెంట్ నాలెడ్జ్ టాస్క్ వారి సౌజన్యంతో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు జిల్లా నలుమూలల నుండి సుమారు 368 యువతీ యువకులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాలో వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొని, ఇంటర్వ్యూలు నిర్వహించి, 196 యువతను ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య డిగ్రీ కళాశాల చైర్మన్ పల్లె భూమేష్ మాట్లాడుతూ, టాస్క్ సౌజన్యంతో జాబ్ మేళా నిర్వహించిన టాస్క్ ఆదిలాబాద్ ఇంచార్జ్ దీప కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డిగ్రీ పూర్తి చేసి కొన్ని సంవత్సరాలుగా ఏ విధమైన పని లేకుండా ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు ఇది చక్కటి అవకాశమని తెలిపారు. ఇటువంటి జాబ్ మేళాలు ప్రతి సంవత్సరం శ్రీహర్ష డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. టాస్క్ ఆదిలాబాద్ ఇంచార్జ్ దీప మాట్లాడుతూ, వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాలో ఉద్యోగం చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని, ఎంతోమంది యువతకు ఉద్యోగాలు కల్పించే అవకాశం తనకు లభించినందుకు ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల సంస్థలకు చెందిన హెచ్ఆర్ ల తోపాటు కళాశాల డైరెక్టర్ పోటో మనోహర్ రెడ్డి, తనుగుల శ్రావణ్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అనిత ఠాకూర్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్ లావణ్య, శ్రీహర్ష ఆధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా దానపెల్లి తిరుపతి

**ఏకగ్రీవంగా ఎన్నిక.. ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా దానపెల్లి తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎన్నికల కోసం నామినేషన్ల ఉపసంహరణ గడువు బుధవారం ముగిసింది. అధ్యక్ష స్థానానికి అడిచెర్ల నాగేందర్, బత్తుల శ్రీనివాస్, బత్తుల సతీష్ బాబు లు, ప్రధాన కార్యదర్శి పదవికి దానపెల్లి తిరుపతి లు నామినేషన్లు దాఖలు చేశారు. ప్రధాన కార్యదర్శి పదవికి ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగుతుండగా, ప్రధాన కార్యదర్శి పదవికి నామినేషన్ వేసిన తిరుపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని సంఘం అడహాక్ కమిటీ సభ్యుడు పుట్ట సదానందం తెలిపారు. ఈ మేరకు ఏకగ్రీవంగా ఎన్నికైన దానపెల్లి తిరుపతి కి సంఘం ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందజేశారు. పోటీలో ఉన్న అధ్యక్ష అభ్యర్థులు జూన్ 13 లోపు వ్యక్తిగతంగా సోషల్ మీడియాలో ప్రచారం ముగించాలని, జూన్ 15న ఎన్నికలు పద్మశాలి సంఘం కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని అడహాక్ కమిటీ సభ్యుడు సదానందం తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా కుల బాంధవులు సహకరించాలని ఆయన కోరారు.

### కుల బాంధవుల ప్రోత్సాహంతో సంఘం అభివృద్ధికి కృషి : దానపెల్లి తిరుపతి

పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శిగా అందరి సహకారంతో సంఘం అభివృద్ధికి పాటుపడతానని స్పష్టం చేశారు. కుల బాంధవుల ప్రోత్సాహంతో సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తానని, తనను ఆదరించి, సహకరించిన కులబాంధవులు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# గాంధారి మండల కేంద్రంలో అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్ పర్యటన..



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండల కేంద్రంలో బుధవారం రోజు అడిషనల్ కలెక్టర్ చందర్ నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ చేయడం జరిగిందని తెలియజేశారు. అనంతరం కామన్ సోక్ పిట్ ని గుర్తించి మార్కింగ్ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గాంధారి మండల ఎంపీడీవో రాజేశ్వర్,ఏపీవో శృతి, ఏఈ హౌసింగ్ ప్రఫుల్, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయితీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ టెట్ పరీక్ష తేదీలు విడుదల

టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ పరీక్షల తేదీలను విద్యాశాఖ ప్రకటించింది. ఈ నెల 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. టెట్ పరీక్షలను 9 రోజుల్లో 16 సెషన్స్‌ల్లో జరుగుతాయని, ప్రతి రోజు రెండు సెషన్స్‌లో పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొంది. మెదటి సెషన్ పరీక్ష ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, రెండో సెషన్ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. కాగా, 5వ తరగతి వరకు బోధించాలనుకునే అభ్యర్థులు పేపర్ 1, ఆరో తరగతి, ఆ పైన బోధించే అభ్యర్థులు పేపర్ 2 ద్వారా పరీక్షలకు హాజరుకానున్నారు. ఈ పరీక్షలు తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో ఉండగా, కొన్ని సబ్జెక్టులకు హిందీ, తమిళం, ఉర్దూ, మరాఠీ, కన్నడ, బెంగాలీ, సంస్కృతం మాధ్యమాల్లో ఉండనున్నాయి.

పరీక్షల తేదీలు : జూన్ 18, 19, 24వ తేదీల్లో పేపర్ 2 మ్యాథ్స్, సైన్స్ పరీక్షలు, జూన్ 20, 23, 24, 27వ తేదీలలో పేపర్ 1 పరీక్షలు జరగనున్నాయి. జూన్ 28వ తేదీ నుంచి 30 వ తేదీ వరకు పేపర్ 2 (సోషల్ స్టడీస్) పరీక్ష జరగనుంది. జూన్ 30వ తేదీన ఒకే రోజు మధ్యాహ్నం సెషన్‌లో పేపర్ 2కు సంబంధించిన మ్యాథ్స్, సైన్స్, సోషల్ స్టడీస్ పరీక్షలు నిర్వహించనున్నారు.

TIMES OF VARTHA (05-06-2025)MA_nelgiri main pages (13-02).qxd 6/5/2025 5:40 AM Page 5



# రెవెన్యూ సదస్సులతో భూసమస్యల పరిష్కారం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని చెన్నూరు మండలం బుద్దారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కొనసాగుతున్న రెవెన్యూ సదస్సులను మండల తహశిల్దార్ మల్లిఖార్జున్ తో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం తొలుతగా రాష్ట్రంలోని 4 జిల్లాలో 4 మండలాలను పైలెట్ మండలాలుగా ఎంపిక చేయడంలో భాగంగా జిల్లాలోని భీమారం మండలాన్ని ఎంపిక చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యల సంబంధిత దరఖాస్తులు స్వీకరించి దాదాపు పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని భీమారం మినహా అన్ని మండలాలలో కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అనంతరం పాఠశాలలో జరుగుతున్న వంటశాల నిర్మాణ పనులు పరిశీలించి వేగవంతం చేసి విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం చెన్నూరు పట్టణంలో కొనసాగుతున్న అమృత్ 2.0 పనులను మున్సిపల్ కమీషనర్ మురలీకృష్ణతో కలిసి పరిశీలించారు. మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ ల ద్వారా ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని అందించడం జరుగుతుందని, అమృత్ 2.0 ద్వారా త్రాగునీటిని అందించేందుకు పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోర్లంలో సీనియర్ కాంగ్రెస్ కార్యకర్తను పరామర్శించిన నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామ కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త కీర్తిశేషులు అయూబ్ గారి కుమారుడు చిరంజీవి రఫాద్ ఖాన్(ఆరిఫ్సెట్మనమడిని )పరామర్శించడం జరిగింది. కొన్ని రోజులుగా కాలు విరిగి అనారోగ్యంతో బాధపడుతున్న రఫాద్ ఖాన్ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. వారి కుటుంబానికి ఏనుగు రవీందర్ రెడ్డి కొండంత అండగా నిలిచి వారికి కుటుంబానికి తనవంతు సహాయంగా ఆర్థిక సహాయాన్ని అందజేయడంజరిగింది . మైనార్టీ కోటగిరి రెసిడెన్షియల్ స్కూల్లో చదువుకొని స్కూల్ టాపర్ గా (534)మార్కులుసాధించినందుకు రవీందర్ రెడ్డి చరవాణి ద్వారా అతనిని అభినందించడం జరిగింది. ఉన్నత చదువులు చదివి భవిష్యత్తులో అత్యంత స్థానానికి ఎదగాలని తన వంతు సహాయ సహకారం ఎల్లవేళలా ఉంటుందని అతనికి భరోసా ఇవ్వడంజరిగింది. ఈకార్యక్రమంలోబోర్లం గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పెద్ద పట్లోలశ్రావణి దేవేందర్ రెడ్డి, మాజీఎంపిటిసి సభ్యులు మన్నె విట్టల్ కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులుపెద్ద పట్లోళ్ల దేవేందర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కమ్మరి నర్సింలు మాజీ వార్డ్ మెంబర్ ఆరిఫా బేగం, మాజీ వార్డ్ మెంబర్ ఎర్రోళ్ల సాయిలు, మాజీ సదర్స్ షేక్ మహబూబ్, సయ్యద్ హైమద్ బాబు ఖాన్ సయ్యద్ అహ్మద్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోతురాజు లింగం, సయ్యద్ మంజూర్, షేక్ హమీద్, షేక్ బబ్లు సయ్యద్ కమార్ మన్నె రాములు, బేగరి గంగారం, తదితరులు గ్రామ కాంగ్రెస్ సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మనస్థాపంతో రైతు ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



మండల కేంద్రానికి చెందిన మార్కంటి గంగమల్లు(35) మనస్థాపంతో ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత 4 నెలల క్రితం దుబాయి నుండి వచ్చినడు. 15 రోజుల క్రితం అతని సదాశివనగర్ శివారులో ఉన్న1.30 ఎకరాల భూమిని ప్రవేటు సర్వేయర్ ద్వారా సర్వే చేయించుకోగా 03 గుంటల భూమి తక్కువ వచ్చినది. ఆ రోజు నుండి దిగులు పెట్టుకుని మన స్థాపం చెందుతూ భాదపడినాడు. ఊరు, కులం వాళ్ళు మళ్ళీ సర్వే చేయిద్దము అని నచ్చ చెప్పిన బాధపడుతున్నాడు . అదే బాధతో జీవితం పై విరక్తి చెంది మంగళవారం గడ్డి మందు త్రాగితే ఎల్లారెడ్డి పేట్ అశ్విని ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరూ పిల్లలు ఉన్నారు. భార్య స్వప్న పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మల్లు పల్లిలో రెవెన్యూ సదస్సు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూర్ మండలంమల్లుపల్లిలో బుధవారం భూభారతి చట్టంపై రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా 93 దరఖాస్తులు వచ్చాయి. డిప్యూటీ ఎమ్మార్వో రోజా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన. భూభారతి చట్టం ద్వారా రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని. భూ సమస్యలు ఏమైనా ఉంటే లిఖితపూర్వకంగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నజీముద్దీన్, జూనియర్ అసిస్టెంట్ పరమాత్మ గౌడ్, ఆ రాజు, యు.రాజు. రికార్డు అసిస్టెంట్ బాల్ రాజ్, గ్రామస్తులురైతులు తదితరులుపాల్గొన్నారు.

# బాన్సువాడ మున్సిపల్ వార్డ్ నుంచి కోయగుట్ట తండా తొలగింపు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:




బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డులో ఉన్న కొయ్య గుట్ట తండాను మున్సిపల్ పరిధిలో నుంచి తొలగించారు .ఈ మేరకు అధికారులు ఉత్తర్వుల ప్రతిని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. మునిసిపల్ సవరణ చట్టం 5/2024 కింద వార్డు నుంచి తండాను తొలగించినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కమిషనర్ శ్రీహరి రాజు తెలిపారు. ఇందుకు సంబంధించి సలహాలు, సూచనలు, ఏమైనా ఉంటే ఆరు రోజుల్లోగా మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

# ఎస్ఎస్సి ఫలితాలలో జిల్లా విద్యార్థుల ప్రతిభ అభినందనీయం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



గత విద్య సంవత్సరం 2024-25లో ఎస్ఎస్సి ఫలితాలలో ప్రభుత్వ, జిల్లా పరిషత్ విభాగంలో జిల్లాలోని జన్నారం మండలం కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎస్ఎస్సి ఫలితాలలో ప్రభుత్వ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడం అభినందనీయమని అన్నారు. జన్నారం మండలం కిష్టాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన రాథోడ్ యోగేశ్వర్ (582), ఏల్పుల నరేందర్ (570), కొత్త అనిల్ (560)లు మంచి మార్కులు సాధించారని, జాతీయ స్థాయిలో ఎన్ఎంఎంఎస్ ఫలితాలలో జిల్లాలో మొదటి స్థానం, జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించడంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న, ఉపాధ్యాయ బృందం కృషి ఎంతో ఉందని తెలిపారు. మేధ చారిటబుల్ ట్రస్ట్-హైదరాబాద్ అందిస్తున్న మేధా సంపూర్ణ శిక్షలో భాగంగా 5 సంవత్సరాలకు గాను ఇంటర్మీడియట్ కార్పొరేట్ విద్య, ఎంబిబిఎస్, ఐఐటి తదితర డిగ్రీ కోర్సులలో ఉచిత విద్యకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం, సిఓఈ గౌలిదొడ్డికి ఎంపిక కావడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు సత్యనారాయణ మూర్తి, చౌదరి, శ్రీనివాస్ రావు, ఉపాధ్యాయ సిబ్బంది దాముక కమలాకర్, గోవర్ధన్, రాజన్న బుచ్చి లింగయ్య, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# మంజీరా నదిలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం



పిట్లం మండలంలోని మద్దెల చెరువు గ్రామ శివారులోని మంజీరా నదిలో సుమారు 40 నుండి 45 సంవత్సరాలు గల గుర్తు తెలియని ఒక మగ వ్యక్తి శవం లభించినది ఇట్టి మృతదేహానికి తెలుపు రంగు అంగీ తెలుపు రంగు ధోతి కలవు మృతుడు సుమారు గ 2 నుండి 4 రోజుల క్రితం చనిపోయినట్లు ఉన్నది కావున మృతుడి యొక్క వివరాలు తెలిస్తే ఈ 8712686171, 8712686170 నెంబర్‌కి సమాచారం ఇవ్వగలరని ఎస్ఐ రాజు తెలిపారు

# సదాశివనగర్ బిజెపి మండల నూతన కార్యవర్గ ఎన్నిక

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్




సదాశివనగర్ భారతీయ జనతా పార్టీ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి తెలిపారు. మండల అధ్యక్షులుగా కుంటా రాంరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఏనుగు జైపాల్ రెడ్డి, గొల్ల ప్రవీణ్, గురేడు సాగర్, గంగాధర్, జనరల్ సెక్రెటరీలుగా అమృత భూంరావు, చరదరగోడ్, సాయికుమార్, రజిత, ట్రెజరర్ గా క్యమ నరేందర్, కార్యవర్గ సభ్యులుగా వడ్ల శ్రీనివాస్, సంతోష్ కుమార్, కోట్ల రమేష్, పి.భాస్కర్, రమేష్ రెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు మార్కింగ్ పరిశీలించిన

## బాన్సువాడ సబ్ కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండల కేంద్రంలోని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి బుధవారం నాడు ఆకస్మికంగా పర్యటించి, ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు సంబంధించిన మార్కింగ్ పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం గుర్తించిన స్థలాల్లో జరుగుతున్న మార్కింగ్ పనులను సబ్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పనులు నిబంధనల ప్రకారం జరుగుతున్నాయో లేదో అని ఆరా తీశారు. లబ్ధిదారులకు కేటాయించిన స్థలాలను సరిగ్గా గుర్తించి, వేగవంతంగా పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట ఎంపీడీవో కమలాకర్, గిర్ధవర్ సీతల్ , పంచాయతీ కార్యదర్శి బలరాం తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత యోగ తరగతులు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త, పిట్లం

పిట్లం మండల కేంద్రంలోని స్థానిక ఆర్య సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రోజున ప్రారంభమైన యోగ ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి ఏడు గంటల వరకు ఆర్య సమాజ్ లో యోగ క్లాసులు నిర్వహించడం జరుగుతుందని ఆర్య సమాజ కమిటీ అధ్యక్షులు పడిగెల విజయ్ కుమార్ తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్య సమాజ్ కమిటీ సభ్యులు చిట్యాల శ్రీనివాస్, సన్నపుల దత్తు, చిలువూరి శ్రీనివాస్, లోక సంతోష్, డాక్టర్ పండరి ,రవి,కిష్టారెడ్డి, అంజిరెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లాలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా పంచాయతీరాజ్, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి, జిల్లా పరిషత్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద మంజూరై కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. జిల్లాలోని స్వంత భవనాలు లేని గ్రామపంచాయతీ కార్యాలయాలు, పురోగతిలో ఉన్న గ్రామపంచాయతీ కార్యాలయాల భవనాల నిర్మాణ పనులు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల బిల్లుల చెల్లింపుల వివరాలు తెలుసుకొని పలు సూచనలు చేశారు. నిర్మాణ దశలు పూర్తి అయిన మేరకు బిల్లులు సమర్పించాలని తెలిపారు. భవన నిర్మాణానికి భూమి గుర్తించని ప్రాంతాలలో త్వరగా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ తెగల జనాభా అధికంగా ఉన్న అటవీ ప్రాంతాల్లో భూమి అందుబాటులో లేనట్లయితే అటవీ భూమి అవసరమైన మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని తెలిపారు. జిల్లాలోని గ్రామపంచాయతీల వారిగా కొనసాగుతున్న గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణ పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ రామ్మోహన్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, ఎఈఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో బడిబాట విజయవంతానికి సమిష్టిగా కృషి చేద్దాం..

## జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-




జిల్లాలో జూన్ 6 నుండి తలపెట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్ తెలిపారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎటిడిఓ పురుషోత్తంతో కలిసి వసతిగృహాల సంక్షేమాధికారులు, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి మాట్లాడుతూ, జిల్లాలో జూన్ 6వ తేదీ నుండి నిర్వహించనున్న బడిబాట కార్యక్రమ విజయవంతానికి అందరం కలిసి సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. జూన్ 6వ తేదీన అన్ని గ్రామాలలో, మున్సిపాలిటీలలో బడిబాట కార్యక్రమం ద్వారా చేపట్టబోయే కార్యక్రమాలపై గ్రామసభలు నిర్వహించి బడి బయట ఉన్న పిల్లలు, 5 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరిని పాఠశాలలో చేర్పించే విధంగా కార్యచరణ చేపట్టాలని, స్వయం సహాయక సంఘాలు, ఎఎపిసి సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వసతిగృహాల సంక్షేమ అధికారులు, పాత విద్యార్థుల భాగస్వామ్యంతో మారుమూల ప్రాంతాలలో అవగాహన కల్పించాలని, ప్రతిజ్ఞ, బడిబాట ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. 7వ తేదీన ఇంటింటిని సందర్శించి బడి వయస్సు పిల్లలను నమోదు చేయాలని, జాబితా తయారు చేయాలని తెలిపారు. 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను బడిలో చేర్పించాలని, పాఠశాలలో విద్యార్థులకు కల్పించే సౌకర్యాలను వివరించాలని, భవిత కేంద్రాలకు పిల్లలకు పంపించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి ఉట్నూర్ లోని కొమురంభీం కాంప్లెక్స్ లోని వికాసం ప్రత్యేక పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. 11వ తేదీన 10వ తేదీ వరకు జరిగిన కార్యక్రమ పురోగతిపై చర్చించి, 12వ తేదీ నుండి కార్యచరణ ప్రకారంగా రోజువారి కార్యక్రమాలపై చర్చించి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 12వ తేదీన పాఠశాలల పున:ప్రారంభించబడి విద్యా సంవత్సరం ప్రారంభమవుతుందని, బడిబాట కార్యక్రమం ఆవశ్యకత తెలిసేలా పండగ వాతావరణంలో పాఠశాలలను అందంగా ముస్తాబు చేయాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించి ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, నోట్ పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్, ఏక రూప దుస్తుల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించాలని, గత విద్యా సంవత్సరంలో విద్యా సంబంధిత అంశాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
06-05-2025


# జేబిసిసిఐ స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశంలో పలు అంశాలకు ఆమోదం




టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఉత్తరాంచల్ డెహ్రాడూన్ లో బుధవారం నిర్వహించిన జేబీసీసీఐ 11వ వేజ్ బోర్డ్ 5వ స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సమావేశంలో దేశవ్యాప్త బొగ్గు గని కార్మికుల సమస్యల పైన సుదీర్ఘంగా చర్చించి, పలు ఆమోద యోగ్యమైన అంశాలను కోలిండియా యాజమాన్యం ఆమోదించిందని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం(బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు, బిఎంఎస్ మీడియా ప్రతినిధి సభ్యుడు, స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యుడు యాదగిరి సత్తయ్య తెలిపారు. సమావేశం అనంతరం ఆయన సమావేశ వివరాలను ఫోన్ ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోల్ ఇండియా యాజమాన్యం పలు అంశాలకు ఆమోదం తెలిపిందన్నారు. వాటిలో బొగ్గు సంస్థల నుండి పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సెటిలింగ్ అలవెన్స్ 12 వేల రూపాయల నుండి 20వేల రూపాయల వరకు చెల్లించుటకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. మెడికల్ అటెండెన్స్ రూల్స్ నియమ నిబంధనలు సవరించి, అనారోగ్యం ఉన్న కార్మికుని హయ్యర్ సెంటర్ కు రిఫెరల్ చేసినప్పుడు సహాయకులు సైతం ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ చెల్లించడానికి అంగీకారం కుదిరిందన్నారు. మజ్దూర్ అనే డిసిగ్నేషన్ ఉన్న జాబ్ డిస్క్రిప్షన్ లో అసిస్టెంట్ అనే డెసిగ్నేషన్ అమలుకు యాజమాన్యంతో ఒప్పందం కుదిరిందన్నారు. దీని ప్రకారం కోల్ షాంప్లింగ్ మజ్దూర్, స్టోర్ ఇష్యూ మజ్దూర్, సర్వే మజ్దూర్ ల డిసిగ్నేషన్లు అసిస్టెంట్ లుగా మారుతాయన్నారు. బొగ్గు గనులు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులు, డిపార్ట్మెంట్లో రాపిడ్ గ్రావిటీ ఫిల్టరేషన్ లతో స్వచ్ఛమైన త్రాగునీరు అందించుటకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. వినికిడి లోపంతో బాధపడుతున్న ఉద్యోగికి 40 వేల రూపాయలు చెల్లించడానికి ఒప్పందం కుదిరిందన్నారు. బొగ్గు గనుల్లో యూనియన్ ద్వారా నామినేట్ చేయబడిన మహిళ ప్రతినిధిని మహిళా సాధికారత కమిటీకి నామినేట్ చేసేందుకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. భూగర్భ గనులు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులు, డిపార్ట్మెంట్లలో పనిచేయుచున్న కార్మికులకు, మహిళా కార్మికులకు మొబైల్ టాయిలెట్ లు ఏర్పాటు చేయాలని కోలిండియా యాజమాన్యం అంగీకరించిందన్నారు. నేషనల్ కోల్ వేజ్ ఒప్పందం ప్రకారం కేటగిరి 1 నుండి కేటగిరి 2 కార్మికులకు ఎంపికకు బదులు పదోన్నతి ప్రయోజనాలు కల్పించాలని చేసిన డిమాండ్ మేరకు త్వరలోనే పరిష్కారం చేస్తామని యాజమని హామీ ఇచ్చిందన్నారు. సర్వీస్ లింక్ డ్ ప్రమోషన్ గడువు తేదీ నుండి అండర్ గ్రౌండ్ కార్మికులకు ఏడు సంవత్సరాలు, సర్ఫేస్ కార్మికులకు ఎనిమిది సంవత్సరాల పదోన్నతి కల్పించడం కాల పరిమితి పై తదుపరి సమావేశంలో నిర్ణయం తీసుకుందామని యాజమాన్యం తెలిపిందన్నారు. సంస్థలో పనిచేస్తున్న ఫోర్ మెన్ లకు 1993 నుండి నేషనల్ సీనియార్టీ పదోన్నతి కల్పించాలని చర్చించగా తదుపరి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగికి పరిమిత సర్టిఫికెట్ కలిగి ఉన్న నేషనల్ సీనియార్టీ గురించి చర్చించగా యాజమాన్యం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. పదవి విరమణ పొందిన బొగ్గు గని కార్మికులకు సవరించిన పెన్షన్, మెమోరండంలో పొందుపరచిన అంశాలపై తదుపరి సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని యాజమాన్యం తెలిపిందన్నారు. ఈ సమావేశంలో అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) నుండి స్టాండర్డ్ డైజేషన్ కమిటీ సభ్యులు సుధీర్ గురుడే, మజ్రుల్ హక్ అన్సారి, సింగరేణి నుండి యాదగిరి సత్తయ్య లు జేబీసీసిఐ లోని ఏఐటియుసి, సిఐటియు, హెచ్ఎంఎస్ సంఘాల ప్రతినిధులు, కోలిండియా, సింగరేణి, బొగ్గు పరిశ్రమల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

# మాదాపూర్, నల్లూర్, కిసాన్ నగర్ రెవెన్యూ సదస్సులలో పాల్గొన్న కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



భూ భారతి రెవెన్యూ సదస్సులలో భాగంగా బుధవారం నిజామాబాద్ జిల్లా జక్రాన్పల్లి మండలం మాదాపూర్, ముప్కాల్ మండలం నల్లూర్, కిసాన్ నగర్ గ్రామాలలో నిర్వహించిన సదస్సులలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొన్నారు. సదస్సుకు హాజరైన రైతులతో భేటీ అయ్యి వారు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, దరఖాస్తుల స్వీకరణ కౌంటర్ వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలన జరిపి అధికారులకు సూచనలు చేశారు. సరిపడా దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఒకే దరఖాస్తులో రైతులు రెండు, మూడు రకాల భూ సమస్యలను పేర్కొనవచ్చని తెలిపారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఆన్లైన్ లో జాగ్రత్తగా ఎంట్రీ చేయాలని అన్నారు. వివరాల నమోదులో తప్పిదాలకు ఆస్కారం కల్పించకూడదని, ఏవైనా సందేహాలు ఉంటే సంబంధిత రెవెన్యూ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. భూ రికార్డులలోని వివరాలను పక్కాగా సేకరిస్తూ ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం 18 రాష్ట్రాలలో సమగ్ర అధ్యయనం జరిపి, నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం అమలులోకి తెచ్చిందని అన్నారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నిర్ణీత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. సమయపాలన పాటిస్తూ అర్జీలు స్వీకరించాలని రెవెన్యూ బృందాలను ఆదేశించారు. భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి భూ భారతి చట్టంలో పొందుపర్చిన మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించేలా రెవెన్యూ బృందాలకు మార్గనిర్దేశం చేశామని కలెక్టర్ ఈ సందర్భంగా రైతులకు తెలిపారు. రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకుని భూ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సదస్సులలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహశీల్దార్ కిరణ్మయి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో 28 వేల 642 మంది రైతుల ఖాతాలలో రూ.325 కోట్ల జమ

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 321 కేంద్రాలు ద్వారా 28 వేల 642 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 95 వేల 554 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 325 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసిన 325 కొనుగోలు కేంద్రాలను మూసి వేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు 1 వేయి 500 మంది సిబ్బంది, హమాలీలు యజ్ఞంలా పని చేస్తున్నారని, నిత్యం 2 వేల నుండి 4 వేల టన్నుల ధాన్యం కాంటా చేసి 90 లారీల ద్వారా 2 వేల నుండి 3 వేల టన్నుల ధాన్యం పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 22 మిల్లులకు తరలించడం జరుగుతుందని, మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు 10 నుండి 20 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని, రైతు పండించిన ధాన్యం నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

# ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి పరిశీలించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోడౌన్ సీల్ ను తెరిచారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన గదులను క్షుణ్ణంగా పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేశారు. ఈవీఎంల భద్రత విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సిబ్బంది సాత్విక్, విజయేందర్ తదితరులు ఉన్నారు.

# అమరవీరుల స్తూపానికి బీసీ, ఎస్సీ, ఎస్టీల అమరవీరుల స్తూపంగా నామకరణం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బీసీ, ఎస్సీ, ఎస్టీ - జేఏసీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా కేంద్రం లో వినాయక్ నగర్ లో ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపానికి తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీల అమరవీరుల స్తూపం గా నామకరణం చేశామని జేఏసీ జిల్లా ఇంచార్జ్ ప్రేమ్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో బలైపోయిన అమరవీరులంతా 99% బీసీ, ఎస్సీ, ఎస్టీ పేద ప్రజలే అని, అధికారం లోకి వచ్చిందంత అగ్రకుల దొరలు, విషం బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు వచ్చిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుమన్ మహారాజ్, జిల్లా అధ్యక్షుడు మహిపాల్ మహారాజ్, జేఏసీ జిల్లా ప్రతినిధులు ప్రశాంత్ డీఎస్పీ మండల అధ్యక్షుడు మైపాల్, ముఖ్య నాయకులు గోపి, మోహన్, ఆత్మ గౌరవ్ పాల్గొన్నారు.




# పశువైద్య పశువర్ధక శాఖ ఆధ్వర్యంలో వ్యాధి నిరోధక టీకాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మూగ జీవాలకు వ్యాధినిరోధక టీకాలు,పశువైద్య పశువర్ధక శాఖఆధ్వర్యములో, మాక్లూర్ మండల పశువైద్యులు డాక్టర్ కిరణ్ దేశ్ పాండే, డాక్టర్ ఉమమాసహెర్, లు బుధవారం, మదన్ పల్లి గ్రామంలో వేశారు. ఈ సందర్భముగా మాట్లాడుతూ, తొలకరి జల్లులు కురియడం వలన వచ్చే కొత్తగడ్డి తినడంతొ గేదలలో గొంతు వాపువ్యాధి, ఆవులలో జబ్బవాపువ్యాది, అలాగే గొర్లలో చిటుకు రోగం వచ్చే అవకాశం ఉన్నందున, మూగ జీవాలు కలిగిన రైతులు ముందుస్తుగా, ప్రభుత్వం అందిస్తున్న ఉచితవ్యాధి నివారణ టీకాలు వేయించాలని అన్నారు.కార్యక్రమంలో వీరి తోపాటు పశు వైద్య సిబ్బంది,పశులు కలిగిన రైతులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి నుండి తస్లీం బేగంకు 2.5లక్షల ఆర్థికసహాయం..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన సయ్యద్ బురాన్ భార్య తస్లీం బేగంకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 2.5లక్షల రూపాయల ఆర్థిక సహాయం మంజూరైంది.నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న తస్లీం బేగంకు మెరుగైన వైద్యం అందించడానికి ఈ నిధులు ఎంతగానో ఉపయోగ పడనున్నాయని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.గతవారం రోజులుగా అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తస్లీం బేగం పరిస్థితి విషమంగా ఉందని,ఆమె బ్రెయిన్‌లో నీరు చేరడంతో చికిత్సకు సుమారు 5లక్షల రూపాయలు ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు.పేదరికంలో ఉన్న సయ్యద్ బురాన్ అంత మొత్తాన్ని భరించలేక నిస్సహాయ స్థితిలో ఉన్న సమయంలో,ఎడపల్లి మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు ఈ విషయాన్ని బోధన్ శాసనసభ్యులు, మాజీ మంత్రి పి.సుదర్శన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న సుదర్శన్ రెడ్డి తక్షణమే స్పందించి,ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి తస్లీం బేగం చికిత్స నిమిత్తం 2.5లక్షల రూపాయలు మంజూరు చేయించారు.మాజీ మంత్రి ఆదేశాల మేరకు, ఎల్‌ఓసికాపీని ఎడపల్లి మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్ రావు సయ్యద్ బురాన్‌కు అందజేశారు. ఈఆర్థిక సహాయంతో తస్లీం బేగంకు మెరుగైన చికిత్స అందించి,ఆమె త్వరగా కోలుకోవడానికి అవకాశం ఏర్పడిందని,సుదర్శన్ రెడ్డి ఉదారతకు,పులిశ్రీనివాస్ రావు చొరవకు ఎడపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బోనకల్ లో విద్యుత్ వినియోగదారుల సదస్సు.

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

బోనకల్ మండల కేంద్రంలో విద్యుత్ వినియోగదారుల సదస్సు ది. 06/06/2025.న బోనకల్ మండలం లోని రావినూతల గ్రామంలో గల రైతు వేదిక కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్ట్ ఏర్పరచినట్లు టిజిఎన్పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్ పర్సన్ తెలిపారు ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చటం, విద్యుత్ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసులు మంజూరు, అదనపు లోడు క్రమబద్ధీకరణ, సర్వీస్ పేరు మార్పు, వాడకానికన్న హెచ్చు మొత్తంలో గత బిల్లులు, కేటగిరి మార్పు, సర్వీస్ రద్దు మొదలగు వాటికి సంబంధించిన విద్యుత్ వినియోగదారులు సమస్యలు రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు. ఈ ఫిర్యాదులు ఉదయం గం. 10:30 ని'ల నుండి 01:00 వరకు స్వీకరించబడునని అన్నారు. కావున వైరా సబ్ డివిజన్ పరిధిలోని వైరా మండలం, బోనకల్ మండలం. టిజిఎన్పిడిసిఎల్ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని.ఎన్.వి వేణు గోపాల చారి,చైర్పర్సన్,కె.రమేష్,మెంబర్ టెక్నికల్ .చరణ్ దాస్, మెంబర్ ఫైనాన్స్, ఎం. రామారావు. ఇండిపెండెంట్ మెంబర్. మరియు వైరా సబ్ డివిజన్. ఏడిఈ. పి. కిరణ్ కుమార్ కోరారు.

# విభశ్రీకి 'ప్రత్యేక జ్యూరీ నాట్య మయూరి అవార్డ్'

## కూచిపూడి నృత్య కళాకారిణి విభశ్రీ కి కలెక్టర్ అభినందనలు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్



నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన తెలీ విభ శ్రీ "ప్రత్యేక జ్యూరీ నాట్య మయూరి అవార్డ్" సొంతం చేసుకుంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ పల్నాడు జిల్లా చిలకలూరి పేట కళా నిలయంలో జరిగిన 40వ జాతీయ స్థాయి నవరస శాస్త్రీయ సంగీత నాట్య కళారూపాల పోటీలలో పాల్గొని 10 ఏళ్ల వయసు లోపు కూచిపూడి నృత్య విభాగం లో "తరంగం" నృత్య ప్రదర్శనకు గాను "ప్రత్యేక జ్యూరీ నాట్య మయూరి అవార్డ్" నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన తెలి విభ శ్రీ సొంతం చేసుకుంది. నగరం లోని కరణం శ్రీనివాస్ నాట్య తరంగిణి కళాశాలలో ప్రత్యేక నృత్యం అభ్యసించింది. తరంగం - ప్లేటు పై నిలబడి తల పై చెంబుతో "కృష్ణం కలయ సఖి" నృత్యాన్ని చేస్తూ ప్రేక్షకులను అబ్బుర పరుస్తూ కళా నిలయం - చిలకలూరి పేటలో ప్రశంసల వర్షం కురిపించారు. చిన్నారి విభా శ్రీ ఇటు శాస్త్రీయ నృత్యాన్నీ, పాశ్చాత్య నృత్యాన్నీ రెండు కళలను ప్రోత్సహిస్తున్న తల్లి దండ్రులైన విజయ్ కుమార్ - ప్రసన్న లను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ప్రత్యేక అభినందనలు తెలిపినారు.

# శ్రీలక్ష్మీనరసింహదేవస్థానం భూమికి కౌలు వేలం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం, జాన్కంపేట్ గ్రామములోని శ్రీ లక్ష్మీ నరసింహ దేవస్థానానికి చెందిన వ్యవసాయ భూమికి బుధవారం కౌలు వేలం నిర్వహించారు.సర్వేనెంబర్ 570, లో 1ఎకరం 29 గుంటల విస్తీర్ణము గల భూమికి జరిగిన ఈ బహిరంగ వేలంలో ఐదుగురు రైతులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ వేలంలో వెలమల మురళి, గుడాల అంజయ్య, గుడాల హనుమంతు, జిరా యాదగిరి, గుడాల అబ్బన్న అనే రైతులు పోటీ పడ్డారు. చివరికి, గుడాల హనుమంతు సంవత్సరానికి రూ. 9,000లు చెల్లించేందుకు అత్యధిక మొత్తాన్ని కోట్ చేసి, ఒక సంవత్సరం పాటు ఆ భూమిని కౌలుకు పొందారు. ఈ వేలం ప్రక్రియ నిజామాబాద్ కార్యాలయం సహాయ కమిషనర్ జూనియర్ సహాయకులు ఎన్.లక్ష్మణ్ పర్యవేక్షణలో పారదర్శకంగా నిర్వహించబడిందని. ఆలయ కార్యనిర్వహణ అధికారి గింజుపల్లి వేణు ఈ వివరాలను వెల్లడించారు. కాగా,సర్వే నెంబర్లు 566, 567, 568, 569 లలో ఉన్న 7 ఎకరాల 18 గుంటల విస్తీర్ణము గల భూమికి సంబంధించి ఎవరూ కూడా కౌలుదారులు డిపాజిట్ చెల్లించనందున,ఆ భూమికి కౌలుకు ఇవ్వబడలేదు. భవిష్యత్తులో ఆభూమికి కూడా వేలం నిర్వహించే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# ప్రాజెక్టు అలుగు నిర్మాణం, కుడి ఎడమ కాలువలకు శాశ్వత పరిష్కారం

## వెంగళరావు సాగర్ అలుగు పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారే



### నాలుగు గ్రామాల రైతులకు తీరనున్న సాగునీటి కష్టాలు

### అలుగునిర్మాణ పనులు ప్రారంభించడంపై రైతులు హర్షం



టైమ్స్ ఆఫ్ వార్త చంద్రుగొండ

వెంగళరావు సాగర్ ప్రాజెక్టు అలుగు పునర్నిర్మాణానికి అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ బుధవారం శంకుస్థాపన చేశారు. ఐదు సంవత్సరాల క్రితం భారీ వర్షాలకు అలుగు పూర్తిగా కొట్టుకుపోవడంతో ప్రాజెక్టు కింద ఉన్న నాలుగు గ్రామాలకు చెందిన 2500 ఎకరాల్లో పంట సాగు చేయడం ప్రశ్నార్ధకంగా మారింది. దీనికి తోడు వర్షపాతం కూడా సరిగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదే విషయాన్ని పలుమార్లు గత ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోవడంతో ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ పలుమార్లు ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టుకు అవసరమైన నిధులను మంజూరు చేయించి నేడు పనులను పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తాను ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సమయంలో గ్రామస్తులు తనను బ్రహ్మరథం పట్టి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించారన్నారు. వారు కేవలం వెంగళరావు ప్రాజెక్టు అలుగు నిర్మాణం చేపడితే చాలు అని నన్ను కోరారు. దీంతో పలుమార్లు అధికారులతో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేసి అంచనా వ్యయం వేయించడం జరిగిందన్నారు. అదే సమయంలో అసెంబ్లీలో మొదటిసారి మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు ముందుగా నేను వెంగళరావు ప్రాజెక్టు అలుగు గురించి మాట్లాడడం జరిగిందన్నారు. ఇక్కడ గిరిజన, గిరిజనేతరుల రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. వెంటనే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, వెంటనే స్పందించి అలుగు పునఃనిర్మాణానికి రూ 33 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నిధులతో ప్రాజెక్టు అలుగుతోపాటు, కట్ట మరమ్మత్తులు, కుడి, ఎడమ, కాలవలల మరమ్మత్తులు చేయటం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఇరిగేషన్ మంత్రి, కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలుగు నిర్మాణం త్వరితగతిన వేగంతో పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ఈఈ కే సురేష్ కుమార్, డి ఈ కృష్ణ శంకర్రావు, ఏ ఈ జి నరసింహారావు, తహసిల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మాలోత్ బోజ్యానాయక్, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫజల్ బక్షి, తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణా, ఎస్డి రసూల్, సారేపల్లి శేఖర్, కీసరి భద్రయ్య, చిన్నంశెట్టి మహేష్, ఇమ్రాన్, వసీం, బుంగ శ్రీను, ఎస్.కె అన్వర్, సిపిఐ మండల కార్యదర్శి బొర్రా కేశవరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాణిజ్య పంటల సాగు.. బహు బాగు

### రైతులకు ఆదర్శం టమాటా రాజు

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం కుప్రియాల్ గ్రామానికి చెందిన దళిత రైతు రాజు వాణిజ్య పంటలను సాగుచేస్తూ అధిక లాభాలను పొందుతున్నాడు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్న తరుణంలో వాణిజ్య పంటలపై మక్కువతో మెలకువలు పాటిస్తూ టమాట సాగులో లాభాలు ఆర్జిస్తూ రైతులకు ఆదర్శంగా నిలిచారు. ఈ రైతును టమాటా రాజుగా పిలుస్తున్నారు. రాజు తన వ్యవసాయ క్షేత్రాన్ని ఉమ్మడి సదాశివనగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగల రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ అనుముల రాజయ్య, బీసీ నాయకులు సాయగౌడ్లను తన వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించాలని కోరారు. ఆయన కోరిక మేరకు బుధవారం ఉదయం వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి రైతు రాజు చేస్తున్న కృషిని అభినందించారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనే నానుడ్ని నిజం చేసిన రైతును చూసి నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగా కార్యకర్తగా దీర్ఘకాలిక పంటలను సాగు చేస్తూ లాభాలు రాక నిత్యం అనేక బాధలతో రాజు కాలం వెళ్లదీసేవాడు. అయితే కెసిఆర్ ప్రకటనకు స్ఫూర్తి పొందిన రాజు 90 శాతం సబ్సిడీపై పాలీ హౌస్ పొంది తన పంట చేన్లో నిర్మించుకున్నాడు. ఆనాటి నుండి వాణిజ్య పంటలను సాగు చేయడం ప్రారంభించారు. పాలీ హౌస్ కాకుండా తనకున్న ఎనిమిది ఎకరాల పంట పొలాల్లో ఇతర పంటలను సాగు చేయడం మానేసి వాణిజ్య పంటలైన టమాట సాగుచేసి అధిక లాభాలను పొందుతున్నానని తెలిపాడు.ఆయన వ్యవసాయం చేయడమే కాకుండా తనకు మిత్రులైన పలు గ్రామాల్లోని యువకులను కూడా ప్రోత్సహించి వాణిజ్య పంటలు సాగు చేయాలని ఒక మార్గదర్శక మారడం అభినందనీయమని మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు అన్నారు.ఇప్పుడు మండలంలోని ఏ గ్రామానికి వెళ్లిన టమాటా రాజు అని పేరు తెచ్చుకున్న యువకుడు జోరుగా పంటలు పండిస్తున్నారు. యువకులు వ్యవసాయని నమ్ముకొని వాణిజ పంటలు సాగు చేసి పలువురికి ఉపాధి కల్పించాలని రాజు ఈ సందర్భంగా తెలిపారు. తన వ్యవసాయ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లిన టిఆర్ఎస్ నాయకులకు చూపించి ఏ విధంగా సాగు చేస్తున్న విధానాన్ని వివరించారు. యువకులు వ్యవసాయం వైపు దృష్టి పెట్టి రాజును ఆదర్శంగా తీసుకోవాలని నాయకులు కోరారు.

## కీటక జనిత వ్యాధుల నియంత్రణలో గ్రామ పంచాయతీ కార్యదర్శిలకు అవగాహన





టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ కల్లడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, డాక్టర్ ప్రకాష్ కుమార్ రవి ఆధ్వర్యంలో డిఎం హెచ్ ఓ డాక్టర్ రాజశ్రీ, డిఎంఓ డాక్టర్ తుకారాం ఆదేశాల మేరకు, మాక్లూర్ మండల పరిధిలోని గ్రామ పంచాయతీల కార్యదర్శులకు కీటక జనత వ్యాధుల నియంత్రణ గురించి సమీక్ష అవగాహన సదస్సు నిర్వహించారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, నివారణకు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని కార్యదర్శులు సూచించారు. వానాకాల ంలో డెంగ్యూ మరియు చికెన్ గున్యా,విష జ్వరాల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున అప్రమ త్తంగా ఉండాలని సూచించారు. శుక్రవారం మరి మంగళవారం డ్రై డే పాటించే విధంగా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. అధిక జరం, మెడ నొప్పులు, కీళ్ల నొప్పులు, తలనొప్పి, శరీరంపై ఎర్రటి మచ్చలు ఏర్పడితే వెంటనే డాక్టర్ను సంప్రదించే విదంగా ప్రజలకు తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు మండల ప్రత్యేక అధికారి ముత్తన్న, ఎండిఓ లక్ష్మారెడ్డి, ఎంపీ ఓ శ్రీనివాస్, హెచ్ ఇ ఓ ప్రవీణ్ రెడ్డి, మరి సూపర్వైజర్లు సుధాకర్, ప్రభాకర్, మండల అన్ని గ్రామాల కార్యదర్శిలు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 16వ వార్షిక బ్రహ్మోత్సవాలు..

### పాల్గొన్న జనసేన నాయకుడు ప్రేమ్ కుమార్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గంలోని భరత్ నగర్ కాలనీలోని శ్రీ హరిహర క్షేత్ర దేవస్థాన కమిటీ చైర్మన్ పి .నాగిరెడ్డి ఆహ్వానం మేరకు శ్రీ లక్ష్మీ గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి 16వ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమమునకు కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ఎన్ .నాగేంద్ర ,కొల్లా శంకర్ , పండుగ సూర్య, కలిగినీడి ప్రసాద్ , పోలేబోయిన శ్రీనివాస్, పులగం సుబ్బు, దేవాలయ కమిటీ సభ్యులు బలరామకృష్ణ చారి, వర్రే నాగరాజు, సూర్యనారాయణ మూర్తి, లక్ష్మీనారాయణ , జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన మల్లు నందినీ విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

చిన్నబీరవల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ సభ్యులు తెలకపల్లి వీరయ్య నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ ను తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆమె చేతుల మీదుగా ప్రారంభం చేశారు,అంతకు ముందు గ్రామ పొలిమేరలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గత్తం బాలరాజు ఆధ్వర్యంలో నందినీ విక్రమార్కకు ఘన స్వాగతం పలికారు,ఇదే గ్రామంలో నూతనంగా వివాహం చేసుకున్న కొత్త జంట రాహుల్ దంపతులను ఆమె ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, ఆత్మా కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు,ప్రేమ్ కుమార్,గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ ఎలమ్మ, పోచమ్మ, అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం..

### ప్రత్యేక పూజలో పాల్గొన్న ఇంచార్జి బండి రమేష్

### బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం లోని మూసాపేట్ గుడ్స్ రోడ్, ఈనాడు ఆఫీస్ దగ్గర లో ఉన్న శ్రీ పోచమ్మ, శ్రీ ఎలమ్మ, ఆలయ కమిటి ఆహ్వానం మేరకు శ్రీ పోచమ్మ, శ్రీ ఎలమ్మ,శ్రీ ముత్యాలమ్మ, శ్రీ బంగారు మైసమ్మ, శ్రీ ఉప్పలమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరై పూజలో పాల్గొన్న కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జి బండి రమేష్ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి అన్ని విభాగాల నాయకులు గొట్టిముక్కల వెంకట్, ఎల్లేష్ యాదవ్, సప్పిడి భాస్కర్, నారాయణ, తూము సంతోష్, మల్లేష్ యాదవ్, శ్రవణ్, బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు అలాగే ఆలయ కమిటి తరపున జిల్లా జీత్ రావ్, జిల్లా బాబురావు, జిల్లా రామ్ మూర్తి, జిల్లా సంజీవ రావు, జిల్లా శేఖర్, జిల్లా శంకర్, ఇతర కమిటి సభ్యులు బండి రమేష్ కి, తూము వేణు కి, కాంగ్రెస్ నాయకులను స్వాగతించి శాలువాతో సన్మానించారు.

## ధైర్యంగా ఉండాలని.. ఏదైనా ఇబ్బంది ఉన్నా నేను మీకు అండగా ఉంటాను

### సర్దార్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కృష్ణా రావు...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



ఇటీవల ఆత్మహత్య చేసుకున్న బోరబండ డివిజన్ బీర్ ఎస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్దార్ కుటుంబ సభ్యులను కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరామర్శించారు.. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ధైర్యంగా ఉండాలని.. ఏదైనా ఇబ్బంది ఉన్న ఎడల నన్ను సంప్రదించాలని వారికి భరోసా ఇచ్చారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనితీరు ఉందని తాను కట్టుకున్న చిన్న ఇల్లును కూడా కూల్చేసి నానారకాలుగా వేధించడం వల్ల తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న సర్దార్ కుటుంబం.. ఇప్పుడు దిక్కుతోచని స్థితిలో ఉందని రాక్షసుల్లా పీడించే కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పే రోజు త్వరలోనే ఉందని.. దయచేసి ఎవరూ కూడా ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడవద్దని ధైర్యంగా ఉండాలని ప్రజలకు సూచించారు.. బిఆర్ఎస్ పార్టీ హయాంలో ఏనాడు కూడా ప్రజల్ని ఇలా ఇబ్బంది పెట్టిన దాఖలాలు లేవని.. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో భయపడవద్దని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమములో మేడ్చల్ మైనారిటీ సెల్ అధ్యక్షులు యండి గౌసుద్దీన్, సత్యం, ఐలయ్య, వీరారెడ్డి, అబ్దుల్ రహీమ్, నూర్, అమీద్, రఫీక్ తదితరులు పాల్గొన్నారు

## బండి రమేష్‌ను సత్కరించిన శ్రీ సీతారామచంద్ర స్వామి అభివృద్ధి కమిటీ సభ్యులు జీవిఆర్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి గ్రామంలో నెలకొన్న శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీని ఏర్పాటు చేసిన కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ ని వారి నూతన కార్యాలయంలో (కైతలాపూర్ రోడ్) కలిసి శాలువా, పూలమాలతో సత్కరించి కృత్ఞతలు తెలిపిన శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు. గొట్టిముక్కల వెంకటేశ్వర రావు (జీవిఆర్)ని కూడా సన్మానించి కృత్ఞతలు తెలుపడం జరిగింది. ఈ కార్యాక్రమంలో మాధవరం శ్రీనివాస్ రావు (టాకిల్) మేకల సుదర్శన్, చెదురుపల్లి శ్రీనివాస్ గౌడ్, గొండ్లల రవీందర్ గౌడ్, తీగల కృష్ణారావు, ముసలి బాలరాజ్, గుత్తికొండ వెంకట్రావు, అంకెనపల్లి రమేష్, అరిగే



శ్రీనివాస్, చేరుకుల రాజు యాదవ్, తూర్పటి కృష్ణవేణి, ఉప్పల విద్యాకల్పన, భాషిపాక నాగమణి తదితరులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
06-05-2025


# పరిసరాల పరిశుభ్రత అతి ముఖ్యం..

**విజ్ఞాన ప్రపంచంలో సామాజిక బాధ్యత కరువు.**
**మితిమీరిన వాడకం భావితరాలకు ముప్పు**
**వేగంగా లోపిస్తున్న పర్యావరణ సమతుల్యత**
**పరిసరాలు శుభ్రత ప్రతి పౌరుని బాధ్యత**
**గడ్డిరాజు ఎమ్మెస్సీ బోటనీ**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మనం మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే పర్యావరణ రక్షణలో భాగమైనట్టే. లేనిపక్షంలో సమతుల్యమైన పర్యావరణం దెబ్బతింటే మానవ మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది. వేగంగా మారుతున్న విజ్ఞాన ప్రపంచంలో పౌరుని కనీస బాధ్యతలు కరువయ్యాయి. ప్లాస్టిక్ అధికంగా వాడటం, గృహాల్లో చెత్త నిర్వాహన పాటించకపోవడం, భూమిలో నుండి అతిగా నేరుని తోడి వృధా చేయడం, వీటితో పాటు మితిమీరిన వనరుల వాడకం ముఖ్యంగా జీవుల మనుగడకు అతి ముఖ్యమైన గాలి, నీరు, భూమిని విచ్చలవిడిగా కలుషితం చేయడం.పర్యావరణంలో అతి ముఖ్యమైన దానిలో గాలి ఒకటి దానిని విషతుల్యం చేసే మానవ కార్యకలాపాలైన అతిగా వాహనాలు వాడటం, ఏసీలు, చెత్తను కాల్చడం, ఫ్యాక్టరీల వంటివి రోజు రోజుకి విస్తృతం అవుతున్నాయి. కొన్ని రకాల చర్యల్లో భాగంగా గర్భన ఉద్గారాలు తగ్గించే విధంగా పాటుపడుతున్నప్పటికీ మరిన్ని చర్యలు ముఖ్యం. అలా అయితేనే కొంతవరకు కాలు ష్యం చేయకుండా నివారించగలం. గాలిలో ఉండవలసిన వాయువుల శాతం క్రమంగా దెబ్బతింటుంది. గాలిలో నైట్రోజన్ 78% ఆక్సిజన్ 21% కార్బన్డయాక్సైడ్ 0.03% ఇతరులు 0.01% ఇవి అవి ఉండవలసిన దానికంటే హెచ్చుతగ్గులు చెవి చూడడం మూలాన వాతావరణం వేడెక్కి జీవుల మనుగడ ప్రశ్నార్థకం అవుతుంది. నీటి వృథా- భూమిపై మానవుడు వినియోగించుకునేందుకు కావలసిన నీరు కేవలం 2% మాత్రమే మిగతా నీరంతా సముద్రపు నీరు అధికంగా లవణాలు కలిగినది. మనకు లభించే మంచి నీరు అధిక ంగా వాడటం వల్ల భూగర్భ జలాలు అడుగంటి నీటి కొరత వల్ల స్వచ్ఛమైన నీరు ప్రతి వ్యక్తికి అందడంలో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. ఈ మధ్యకాలంలో చూస్తే అభివృద్ధి చెందుతున్న పెద్ద నగరాలైన ఢిల్లీ, చెన్నై వంటి వాటిలో నీటి సమస్య మరింత తీవ్రమైనది దీంతో ప్రజలు కనీస అవసరాల కోసం వాడే నీటిపై ఆంక్షలు విధించవలసిన పరిస్థితి తలెత్తింది.ఇటీవల విడుదల చేసిన UNCCD నివేదిక ప్రకారం భూమిలో సారం తగ్గి పరిస్థితులు ఎడారికరణకు దారితీస్తున్నాయని నివేదించారు. ప్రపంచ వ్యాప్తంగా 54 శాతం రేంజ్ భూములు (శ్రేణి భూములు) ఉన్నప్పటికీ, ఇందులో ఇప్పటికే 50 శాతం క్షీణించిపోతుంది. దీనివల్ల భవిష్యత్తులో ఆహార లభ్యత కష్టమవుతుంది. కారణాలు సారవంతమైన భూమిని గృహ అవసరాలకు అధికంగా మార్చడం, అవసరం లేకున్నా అధికంగా వినియోగించడం వల్ల అనేక జీవులకు గూడు కరువై జాతుల క్షీణత వల్ల జీవవైవిధ్యం కోల్పోవడం జరుగుతుంది. నేల సారవంతం తగ్గడం వల్ల నేల కోతకు గురికావడం, చెట్ల పొదలను తొలగించి వ్యవసాయ భూములుగా మార్చడం, అదేవిధంగా విపరీతమైన కృత్రిమ ఎరువుల వాడకం వల్ల నేల సారవంతం దెబ్బతింటుంది. ఇప్పటికిప్పుడు ఆహారాన్ని ఉత్పత్తి చేసే రైతులు ప్రపంచవ్యాప్తంగా 200 కోట్ల మంది భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని సామాజిక బాధ్యతగా భావించి సంరక్షించాలి.





గడ్డిరాజు
ఎమ్మెస్సీ బోటనీ

# రూల్స్‌తో మాకేంటి మా పనే మాకు ముఖ్యం..!

**- నడి రోడ్డుపై లారీ పెట్టి జామాయిల్ లోడ్ చేస్తున్న గుత్తేదారు**

**- దీంతో గ్రామస్తులు వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు**





టైమ్స్ ఆఫ్ వార్త - చంద్రుగొండ

ప్రభుత్వ రూల్స్ తో మాకేంటి మా పని మాదేనంటూ రోడ్డు అడ్డంగా లారీనీ నిలిపి జామాయిల్ కర్ర లోడ్ చేస్తున్న ఓ గుత్తేదారుడు.. వివరాల్లోకి వెళ్తే చంద్రుగొండ మండలం ఇమ్మడి రామయ్య బంజర నుంచి సీతాయిగూడెం వెళ్లే బిటి రోడ్డులో జామాయిల్ కర్రను కొనుగోలు చేస్తున్న ఓ గుత్తేదారుడు రోడ్డుకు ఇరువైపులా జామాయిల్ కర్రలను వేసి నడిరోడ్డుపై లారీని నిలిపి లోడ్ చేయిస్తున్న తీరు అటుగా వెళుతున్న మీడియా మిత్రులు కంటబడింది. ఇదేంది ఇలా రోడ్డుమీద లోడ్ చేస్తున్నావు. ఈ రోడ్ లో వాహనాలు ఎలా వెళ్తాయి. కనీసం గ్రామస్తులు ఎలా నడిచి వెళ్తారు అని అడిగితే ఆ గుత్తేదారుడు అవేమీ మాకు తెల్వదు మేము ఇలాగే చేస్తాం అంటూ వెళ్లిపోయాడు. దీంతో అటుగా వెళ్తున్న వాహనదారులు లారీ అడ్డు తీయకపోవడంతో చేసేదేమీ లేక వెను తిరిగి వెళ్లిపోయారు.

## గుత్తేదారుడి పై గ్రామస్తులు, వాహనదారులు, ఆగ్రహం

గ్రామ ప్రజలు, వాహనదారులు, పశువులు, వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపుల కర్రలు వేయడంతో పాటు లారీని అడ్డంగా పెట్టడంతో వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు మండల కేంద్రానికి చేరుకునే వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ శాఖ అధికారులు రోడ్డుపై వాహనం నిలిపి లోడ్ చేస్తున్న కూడా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రమాదం జరిగినప్పుడు హడావుడి చేసే అధికారులు ఇప్పుడు ఎటుపోయారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రోడ్డుపై వాహనాలు నిలపకుండా అధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# బడులు ప్రారంభం కల్లా పెండింగ్ పనులు పూర్తి కావాలి

**- లేనిపక్షంలో కాంట్రాక్టర్ రద్దు చేయండి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త చంద్రుగొండ

జూన్ 12వ తేదీ లోపు ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న రిపేర్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అధికారులను ఆదేశించారు. బుధవారం మండల పరిధిలోని సీతాయిగూడెం గ్రామంలో అలుగు పున నిర్మాణ కార్యక్రమానికి వచ్చిన జారే ఆదినారాయణ, పంచాయతీరాజ్ శాఖ అధికారులతోలో చర్చించారు ఈనెల 12వ తేదీన సీతాయిగూడెం గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల, చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ప్రారంభిస్తామని. ఈ లోపు మిగిలిపోయిన పనులను త్వరితగతిన వేగంతో పూర్తి చేయాలని పంచాయతీరాజ్ డిఈ సైదుల్ రెడ్డి ని ఆదేశించారు. చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనులు ప్రారంభించి సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు పనులు ఎందుకు పూర్తి కాలేదని అధికారులపై ఆగ్రహించారు. సదర్ కాంట్రాక్టర్ పనులు చేయకపోతే అతని కాంట్రాక్టర్ రద్దు చేసి వేరే వారికి ఇచ్చి పనులు చేయించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యంగా విద్యా, వైద్యం, గ్రామాల్లో మౌలిక సదుపాయాలపై దృష్టి సారించిందని ఎక్కడైనా చిన్న తప్పిదం దొర్లిన ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. ముఖ్యంగా ప్రతి పాఠశాలలో టాయిలెట్లు, మరుగుదొడ్లు, డ్రింకింగ్ వాటర్, లైట్లు ఫ్యాన్లు, తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలన్నారు. అలాగే పిల్లలు ఆడుకునేందుకు



ప్లే గ్రౌండ్ మట్టితో చదును చేయించాలన్నారు. ఈ పనులన్నీ ఈ నెల 12వ తేదీలో పూర్తి కావాలని ఆదేశించారు. లేకపోతే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న రెవిన్యూ సదస్సులో పాల్గొని భూభారతి వల్ల కలిగే లాభాలను రైతులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుడు వంశీ కి రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు ఇప్పించిన రవి



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపల్ పరిధిలోని గుండ్ల పోచంపల్లి ఇండస్ట్రీ ఏరియాలో "ఆర్ జె పి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్" కంపెనీలో వంశీ అనే కార్మికుడు గత ఐదు సంవత్సరాల నుంచి పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల ఆర్ జె పి టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో మానేయడం జరిగింది... వంశీ అనే కార్మికుడికి గ్రాడ్యుయేట్ డబ్బులు రూ.30,000వేలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని ఎన్నిసార్లు అడిగినా వంశీ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదని, తెలుసుకొని అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు వంశీ తనకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన ఆఫీస్ వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ యజమా న్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి వంశి కి రావలసిన గ్రాడ్యుయేట్ డబ్బులు 30,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు వంశీ, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం..


**బీసీ నాయకులు తెల్ల హరికృష్ణ, జర్నలిస్ట్ లు దాదే వెంకట్, రాకేష్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట్ గూడ్స్ రోడ్ లోని ఈనాడు ఆఫీస్ దగ్గర గల శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు జిల్ల జీత్ రావు, జిల్ల బాబురావు, జిల్ల వెంకటేష్, జిల్ల సంజీవ్, జిల్ల గోపాల్, జిల్ల మధు ల ఆహ్వానం మేరకు శ్రీ నల్ల పోచమ్మ, శ్రీ ఎల్లమ్మ, శ్రీ బంగారు మైసమ్మ, శ్రీ ముత్యాలమ్మ, శ్రీ ఉప్పలమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ వారితో పాటు పాత్రికేయ మిత్రులు ఇప్ప రాకేష్, దాదే వెంకట్, ముని, గొర్లి శంకర్ రావు, కే మోహన్ రావు తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాద్ తీసుకొని అన్న ప్రసాదం స్వీకరించి ఆ అమ్మవార్ల కృపకు పాత్రులు అయినారు...

# క్లారిటీ సిటీ స్కాన్ సెంటర్ సిజ్ చేసిన వైద్య బృందం..




టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని క్లారిటీ సిటీ స్కాన్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని రాజశ్రీ బుధవారం సాయంత్రం సీజ్ చేశారు. సిటీ స్కాన్ డయాగ్నొస్టిక్ సెంటర్ ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సిటీ స్కాన్ సెంటర్‌కు రిజిస్ట్రేషన్ లేకపోవడం వైద్య అధికారుల తనిఖీలలో వెల్లడైంది. వైద్యులు అందుబాటులో లేకపోవడం,రికార్డుల నమోదు సక్రమంగా లేకపోవడంతో ఈ సి. టీ స్కాన్ సెంటర్ ను మూసి వేస్తున్నట్లు తెలిపారు.ఈ తనిఖీలలో ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ సమత, డాక్టర్ ప్రవీణ్,వేణు గోపాల్ తదితరులు ఉన్నారు.

# మొక్కలు నాటండి పచ్చదనాన్ని పెంచండి అంటూ క్రై సి ఆర్ వై సంస్థ పిలుపు..

**ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటాలి : బీపీ నాయక్**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మనుషులకు ఈ భూమ్మీద మనుగడ అని బీపీ నాయక్ అన్నారులి. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, ప్రముఖ ఎన్జీవో క్రై (చైల్డ్ రైట్స్ అండ్ యు) సంస్థ ఆధ్వర్యంలో పర్యావరణ సంరక్షణ మరియు పచ్చదనం గురించి ఏర్పాటు చేసిన సదస్సుకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు, నాయక్ భరోసా వ్యవస్థాపకులు బీపీ నాయక్ పాల్గొన్నారు. అనంతరం పచ్చదనం పెంచడం కొరకు మరింత చొరవ తీసుకోవాలని గ్రామపంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ బాలబాలికల చేత మొక్కలు నాటడం కార్యక్రమం మరియు చెట్ల పెంపకం విత్తనాభివృద్ధి వంటి అంశాలను విద్యార్థులకు నేరుగా బోధించడం ద్వారా క్రై సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. మన భూమిని పచ్చగా, స్వచ్ఛంగా ఉంచేందుకు కృషి చేద్దాం. చెట్లు నాటడం, నీటిని ఆదా చేయడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, శుభ్రమైన శక్తిని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుదాం. ప్రకృతిని సంరక్షించడం మనందరి బాధ్యత! రేపటి తరాలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన భూమిని అందిద్దాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్రై సంస్థ రాణి నిర్వాహకులు బాల బాలికలు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్‌కు నోటీసులు



"మొదటి పేజీ తరువాయి"


పిలిచే ధైర్యం రేవంత్‌రెడ్డికి లేకపోవడం సిగ్గుచేటన్నారు. 90 శాతం పంప్‌హౌజ్‌ల పనులు చేసిన కాంట్రాక్టర్‌ను ఎందుకు వదిలేశారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. లక్ష కోట్ల అవినీతి జరిగిందని రేవంత్ రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నారని, కానీ ఆ ప్రాజెక్టు కట్టిందే దాదాపు రూ.80,000 కోట్లతో అని తెలిపారు.ఏపీ ప్రభుత్వం చేపడుతున్న బనకచర్ల ప్రాజెక్టును సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు వ్యతిరేకించడం లేదని ప్రశ్నించారు. గోదావరి-పెన్నా అనుసంధానం పేరిట నీటి తరలింపును తక్షణమే అడ్డుకోవాలని, ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం నుంచి బీజేపీ తరపున 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు ఉన్నా కేంద్రం నుంచి రాష్ట్రానికి ఏమీ తేవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీజేపీలో ఉన్న ఒకే ఒక్క తెలంగాణ ఉద్యమ బిడ్డ ఈటల రాజేందర్ కూడా మాట్లడకపోవడం శోచనీయమన్నారు. బనకచర్ల ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేసే బాధ్యతను, అలాగే కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హౌదా తీసుకొచ్చే బాధ్యతను ఆయన తీసుకోవాలని కోరారు.

# అంగన్వాడీలో చిన్నారులకు ఎగ్ బిర్యానీ

"మొదటి పేజీ తరువాయి"

**మినీ అంగన్వాడీ టీచర్లకు ప్రమోషన్లు ఇచ్చాం**



అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు దశాబ్ద కాలంగా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, తాము అధికారంలోకి వచ్చాక ఆ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నామని తెలిపారు. మినీ అంగన్వాడీ టీచర్లకు ప్రమోషన్లు కూడా ఇచ్చామని తెలిపారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను రెట్టింపు చేశామన్నారు. పంచాయతీరాజ్ శాఖలో 93 వేల మంది చిరు గ్రామీణ ఉద్యోగులకు గ్రీన్ ఛానల్‌లో జీతాలు ఇస్తున్నామని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల జీతాలను గ్రీన్ ఛానల్‌లో ప్రతినెలా అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అంగన్వాడి టీచర్లు హెల్పర్ల పని ఒత్తిడిని తగ్గించేందుకు త్వరలో 14 వేల ఖాళీలను భర్తీ చేస్తామని వివరించారు. అంగన్వాడి కేంద్రాలను అక్షర జ్ఞానానికి, పోషకాహారానికి, ఆరోగ్యానికి, ఆటవిడుపుకు, వికాసానికి కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్లే స్కూళ్లకు ధీటుగా అంగన్వాడీలను సిద్ధం చేసి తల్లిదండ్రుల ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నామని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలకు నాసిరకం సరుకులు సరఫరా చేసే సప్లయర్స్‌ను బ్లాక్ లిస్టులో పెడుతున్నామని చెప్పారు. అంగన్వాడి లబ్ధిదారులకు అందిస్తున్న కోడిగుడ్ల విషయంలో జాగ్రత్తలు పాటించాలని అధికారులను ఆదేశించారు. కోడి గుడ్డును ఉడకబెట్టి అలాగే ఇవ్వకుండా, రెండు ముక్కలు చేసి ఇస్తే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని మంత్రి సూచించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999